# చట్టం

సంపూర్ణ స్వతంత్ర దినపత్రిక

సోమవారం
హైదరాబాద్
10.03.2025

సంపుటి : 15 సంచిక: 181
పేజీలు: 8 వెల: రూ.5

@ChattamTV




## భారత్‌కే ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ

ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీని టీమ్ ఇండియా సొంతం చేసుకుంది. దుబాయ్ వేదికగా ఆదివారం జరిగిన ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ ఫైనల్స్‌లో 252 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశిత 50 ఓవర్లలో మరో ఆరు బంతులు మిగిలి ఉండగానే నాలుగు వికెట్ల తేడాతో టీం ఇండియా చేదించింది. ఆరు వికెట్లు కోల్పోయి 256 పరుగులు చేసింది. 252 పరుగుల విజయ లక్ష్యంతో బరిలోకి దిగిన టీమ్ ఇండియా ఓపెనర్లు రోహిత్ శర్మ, శుభ్‌మన్ గిల్ తొలి వికెట్ భాగస్వామ్యానికి 105 పరుగులు జత చేశారు. 105 పరుగుల వద్ద మిచెల్ శాంత్నర్ బౌలింగ్‌లో ఫిలిప్‌స్‌కు శుభ్‌మన్ గిల్ క్యాచ్ ఇచ్చి పెవిలియన్ బాట పట్టాడు. వన్ డౌన్ బ్యాట్‌స్‌మన్‌గా వచ్చిన విరాట్ కోహ్లీ.. బ్రేస్‌వాల్ బౌలింగ్‌లో ఎల్‌బీడబ్ల్యూ కావడంతో క్రీజ్‌ను వదిలేశాడు. తర్వాత వచ్చిన శ్రేయాస్ అయ్యర్‌తో కలిసి రోహిత్ శర్మ జట్టు స్కోర్ చకచకా పెంచడానికి ప్రయత్నించారు. ఈ తరుణంలో 122 పరుగుల వద్ద రోహిత్ శర్మ ఔట్ కావడంతో టీమ్ ఇండియా మూడు వికెట్లు కోల్పోయింది. శ్రేయాస్ అయ్యర్, అక్షర్ పటేల్ నెమ్మదిగా ఆడుతూ స్కోర్ పెంచడానికి ప్రయత్నించారు. కానీ 48 పరుగులతో శ్రేయాస్ అయ్యర్, 29 పరుగులతో అక్షర్ పటేల్ వెంటవెంటనే ఔటయ్యారు.

## ప్రపంచంతో పోటీ పడేలా యంగ్ ఇండియా స్కూల్స్

- అంతర్జాతీయ స్థాయి టెక్నాలజీతో నిర్మిస్తం
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కామెంట్స్
- 55 స్కూల్లకు రూ.11,600 కోట్ల నిధుల మంజూరుకు ఉత్తర్వులు



**హైదరాబాద్, చట్టం :** సంచలన నిర్ణయాలతో దూసుకుపోతున్న రేవంత్ రెడ్డి సర్కార్ మరో విప్లవాత్మక నిర్ణయాన్ని అమలు చేసే దిశగా అడుగులు వేస్తోంది. అదే.. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల నిర్మాణం. కాగా.. ఈ పాఠశాలల నిర్మాణంపై ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. ఈ మేరకు.. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కీలక ప్రకటన చేశారు. ఖమ్మం జిల్లా మంత్రులు, ఇతర నేతలతో కలిసి ఆదివారం భట్టి విక్రమార్క మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మాట్లాడిన భట్టి.. అంతర్జాతీయ ప్రమాణాలతో పేద విద్యార్థులకు ఉన్నత విద్య అందించబోతున్నట్లు తెలిపారు. ఈ మేరకు.. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల నిర్మాణంలో భాగంగా.. రూ.11,600 కోట్లతో 55 పాఠశాలు మంజూరు చేస్తున్నట్టుగా జీవో విడుదల చేశామని భట్టి విక్రమార్క తెలిపారు. అంతర్జాతీయ స్థాయిలో.. టెక్నాలజీతో నిర్మించనున్న ఈ రెసిడెన్షియల్ స్కూళ్లు.. ప్రైవేటు విద్యారంగంలోనే కాదు దేశంలో కూడా ఎక్కడా లేవని భట్టి విక్రమార్క చెప్పుకొచ్చారు. ఒక్కో పాఠశాల 20 నుంచి 25 ఎకరాల ప్రాంగణంలో.. అద్భుతమైన క్రీడా మైదానాలతో, టీచింగ్ స్టాఫ్ కూడా అక్కడే ఉండే విధంగా కావాల్సిన వసతులు కల్పించనున్నట్లు భట్టి విక్రమార్క వివరించారు. డిజిటల్ ఎడ్యుకేషన్, మినీ థియేటర్ సహా అధ్భుతమైన డిజైన్ చేసి.. పేద విద్యార్థుల కోసం అత్యున్నత ప్రమాణాలతో పాఠశాలల నిర్మాణం ఉంటుందని తెలిపారు. విద్యార్థులు ప్రపంచంతో పోటీ పడే సిలబస్‌ను ఏర్పాటు చేయబోతున్నట్లు భట్టి తెలిపారు.




# ప్రజా ప్రభుత్వంలో నేతన్నలకు పెద్దపీట

- కొండా లక్ష్మణ్ బాపూజీ ఎన్నో త్యాగాలు చేశారు
- ఆయన చనిపోతే మాజీ సీఎం కనీసం చూసేందుకు కూడా వెళ్లలేదు
- టెక్స్‌టైల్ వర్సిటీ ఏర్పాటు చేసి దానికి బాపూజీ పేరు పెట్టాం
- 1.30 కోట్ల చీరలు నేసే ఆర్డర్లను రాష్ట్ర నేతన్నలకు ఇస్తున్నాం
- కులగణన నచ్చనివారు సర్వేపై దుష్ప్రచారం చేస్తున్నారు
- అఖిల భారత పద్మశాలి మహాసభలో సీఎం రేవంత్ కామెంట్స్

**చట్టం హైదరాబాద్:** ప్రజా ప్రభుత్వంలో నేతన్నలకు పెద్దపీట వేస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ ఉద్యమం కోసం కొండా లక్ష్మణ్ బాపూజీ ఎన్నో త్యాగాలు చేశారనిక, ఆయన చనిపోతే మాజీ సీఎం కనీసం చూసేందుకు కూడా వెళ్లలేదని విమర్శించారు. ప్రజా ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత టెక్స్‌టైల్ వర్సిటీ ఏర్పాటు చేసి దానికి కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు పెట్టామని సీఎం గుర్తుచేశారు. ఆసిఫాబాద్ మెడికల్ కాలేజీకి కూడా ఆయన పేరు పెట్టనున్నట్లు వెల్లడించారు. నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో నిర్వహించిన అఖిల భారత పద్మశాలి మహాసభలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొని మాట్లాడారు.

**1.30 కోట్ల చీరల ఆర్డర్**

"రైతన్నలకు ఇస్తున్న ప్రాధాన్యతను నేతన్నలకు కూడా ఇస్తున్నాం. నన్ను ఆశీర్వదించిన కుటుంబాలకు ఏదైనా చేయాలనే తపనతో ఉన్నా. నన్ను గుండెల్లో పెట్టుకున్న మీ రుణం తీర్చుకుంటాను. నేతన్నలకు ప్రభుత్వ ఆర్డర్లను రద్దు చేసిన అప్రతిష్ట ఉండొద్దని భావించాను. అందుకే, మహిళా సంఘాల్లోని వారికి రెండు చీరలు ఇవ్వాలని నిర్ణయించాం. 1.30 కోట్ల చీరలు నేసే ఆర్డర్లను రాష్ట్ర నేతన్నలకు ఇస్తున్నాం. 1939 తర్వాత కులగణన ఇప్పటివరకు మళ్లీ జరగలేదు. మండల్ కమిషన్ వేసి బీసీలకు రిజర్వేషన్లు పెంచింది కాంగ్రెస్ ప్రభుత్వం. భారత్ జోడో యాత్రలో బలహీనవర్గాల కష్టాలను రాహుల్ గాంధీ చూశారు. కులగణన చేసి జనాభా దామాషాలో బీసీలకు న్యాయం చేయాలన్నది ఆయన ఆశయం. ఈ క్రమంలోనే లక్షమంది ఎన్యుమరేటర్లను నియమించి రాష్ట్రంలో పకడ్బందీగా కులగణన నిర్వహించాం. కులగణన నచ్చనివారు సర్వేపై దుష్ప్రచారం చేస్తున్నారు. తప్పు ఎక్కడ జరిగిందో నిరూపించమంటే ఎవరూ ముందుకు రావట్లేదు. బీసీ రిజర్వేషన్ల పెంపు కత్తి మోదీ మెడకు చుట్టుకుంటుందని బీజేపీ నేతల భయం"అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు.



## అమెరికాలో హిందూ ఆలయంపై దాడి

- దుశ్చర్యను ఖండించిన భారత ప్రభుత్వం

**చట్టం న్యూఢిల్లీ:** అమెరికాలోని కాలిఫోర్నియాలో హిందూ ఆలయంపై దాడి జరిగింది. చినో హిల్స్‌లోని బాప్స్ స్వామినారాయణ్ మందిరంపై పెయింట్‌తో కొందరు వ్యక్తులు విద్వేషపూరిత రాతలు రాశారు. ఆలయ అధికారులు ఎక్స్ వేదికగా ఈ విషయాన్ని వెల్లడించారు. అయితే, ఈ దుశ్చర్యను భారత ప్రభుత్వం ఖండించింది. విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ ఈమేరకు ఓ ప్రకటన విడుదల చేశారు. 'కాలిఫోర్నియా చినో హిల్స్‌లోని హిందూ దేవాలయంపై జరిగిన దాడి వార్తలను చూశాం. ఇలాంటి హేయమైన చర్యలను మేము తీవ్రంగా ఖండిస్తున్నాం. ఈ ఘటనకు బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని స్థానిక అధికారులను డిమాండ్ చేస్తున్నాం. అదే విధంగా ప్రార్థనా స్థలాలకు తగిన భద్రతను కల్పించాలని కోరుతున్నాం' అని జైశ్వాల్ పేర్కొన్నారు. గతేడాది సెప్టెంబర్‌లోనూ ఇలాంటి ఘటనలే చోటుచేసుకున్నాయి. కాలిఫోర్నియా శాక్రమెంటోలోని బాప్స్ శ్రీ స్వామినారాయణ మందిరంపై విద్వేషపూరిత రాతలు రాశారు. దీనికి ముందు సైతం న్యూయార్క్‌లోని బాప్స్ మందిరం వద్ద దుండగులు ఇదే విధంగా ప్రవర్తించారు.

## ముగ్గురికి చాన్స్



- ఎమ్మెల్సీ అభ్యర్థులుగా అద్దంకి, విజయశాంతి, శంకర్ నాయక్
- నాలుగు స్థానాల్లో ఒక స్థానం సీపీఐకి కేటాయింపు
- ప్రకటన విడుదల చేసిన కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్

**చట్టం , హైదరాబాద్:** ఎట్టకేలకు కాంగ్రెస్ ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థుల జాబితా ఖరారు అయింది. నాలుగు స్థానాల్లో ఒక స్థానాన్ని సీపీఐకి కేటాయించింది. మిగిలిన మూడు స్థానాలకు కాంగ్రెస్ అభ్యర్థులుగా అద్దంకి దయాకర్, శంకర్ నాయక్, విజయశాంతి పేర్లను ఖరారు చేసినట్టు ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ఓ ప్రకటనలో తెలిపారు. ఎమ్మెల్యేల కోటా నుంచి ఐదు ఎమ్మెల్సీల ఎన్నికకు ఈ నెల 10వ తేదీలోగా నామినేషన్లు దాఖలు చేయాల్సి ఉంది. ఎమ్మెల్యేల సంఖ్యాబలం ఆధారంగా మూడు కాంగ్రెస్‌కు, ఒకటి బీఆర్ఎస్ కు వస్తాయి. ఐదో స్థానం కోసం ఎంఐఎంతోపాటు మరికొన్ని ఓట్లు అవసరమవుతాయి. భారాస నుంచి కాంగ్రెస్‌లో చేరిన వారు ఓట్లు వేస్తే కాంగ్రెస్‌కు నాలుగో సీటు లభించే అవకాశమున్నా, సుప్రీం కోర్టులో కేసు నేపథ్యంలో ఈ ఎమ్మెల్యేలు ఎలాంటి వైఖరి తీసుకుంటారన్నది చూడాల్సి ఉంది. అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు తమకు ఎమ్మెల్సీ స్థానం ఇవ్వాలని సీపీఐ కోరింది. సీపీఐ అగ్ర నాయకత్వం కూడా కాంగ్రెస్ ముఖ్య నాయకులతో మాట్లాడారు. దీంతో ఆ పార్టీకి ఒక స్థానం కేటాయించారు. అభ్యర్థి ఎంపికపై ఇప్పటికే సీపీఐ రాష్ట్ర కార్యవర్గం చర్చిస్తోంది. ఆ పార్టీ తరఫున ఎమ్మెల్సీ ఆశావహుల్లో నెల్లికంటి సత్యం యాదవ్, చాడ వెంకటరెడ్డి ఉన్నారు.

## గల్లీలో కాదు.. ఢిల్లీలోనే తేలుద్దాం


- కేంద్రం నుంచి రాష్ట్రానికి రావాల్సిన నిధుల విషయంపై చర్చిద్దాం
- కాంగ్రెస్ సర్కారుకు ఎంపీ రఘునందన్ చాలెంజ్

**చట్టం , హైదరాబాద్:** కేంద్రం నుంచి సాధించాల్సిన నిధుల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన ఆల్ పార్టీ మీటింగ్ పై బీజేపీ ఎంపీ రఘునందన్ రావు హాట్ కామెంట్స్ చేశారు. గల్లీలో కాదు ఢిల్లీలోనే ఈ విషయంపై తేలుద్దామని ఆయన అన్నారు. ఢిల్లీకి రావాలని అధికార కాంగ్రెస్ సర్కారుకు ఆయన చాలెంజ్ విసిరారు. షార్ట్ టైమ్ లో సమాచారం ఇచ్చి ఆల్ పార్టీ మీటింగ్ కు రమ్మంటే ఎలా అని ఆయన ప్రశ్నించారు. ఆదివారం రఘునందన్ రావు మీడియాతో మాట్లాడారు. 'మార్చి 10 నుంచి ఏప్రిల్ 3 వరకు పార్లమెంట్ సమావేశాలు ఉన్నాయి. మీ పంచాయితీ అంతా ఢిల్లీతోనే కదా. ఢిల్లీలోని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి నివాసంలో అన్ని పార్టీల మీటింగ్ పెడదాం. అక్కడే ఎంపీలందరం కలిసి కేంద్ర మంత్రుల వద్దకు వెళ్దాం' అని రఘునందన్ రావు పేర్కొన్నారు. తెలంగాణ అభివృద్ధి విషయంలో బీజేపీ కంటే ఎక్కువ చిత్తశుద్ధి ఇంకెవరికి ఉందని ఆయన ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం అడిగినా.. అడకపోయినా తెలంగాణ కోసం పని చేసేది బీజేపీ నేన్నారు. ఎగ్గొట్టిన హామీల అమలుపై కాంగ్రెస్ సర్కారు ఫోకస్ పెట్టాలన్నారు. 'ముఖ్యమంత్రిగా చేయాల్సిన పని చేయకుండా కేంద్రప్రభుత్వంపై రేవంత్ రెడ్డి నిందలు వేయడం సరికాదు. కేంద్రప్రభుత్వం చర్లపల్లిలో రూ.500 కోట్లతో రైల్వే టెర్మినల్ కడితే.. అక్కడ రూ. 5 కోట్లు పెట్టి రోడ్డు వేయడానికి రేవంత్ రెడ్డికి చేతకావట్లేదు. బీఆర్ఎస్ తో బీజేపీకి ఒప్పందం ఉందంటూ రేవంత్ రెడ్డి గాలి మాటలు మాట్లాడుతున్నారు. అదే నిజమైతే నిరూపించాలి. కేసీఆర్ తో బీజేపీకి ఒప్పందం ఉండే ఎమ్మెల్సీ కవిత జైలుకు ఎందుకు వెళ్తారు? కాంగ్రెస్ పార్టీకే బీఆర్ఎస్ తో ఒప్పందం ఉంది. అందుకే కేసీఆర్, కేటీఆర్ ను అరెస్టు చేయడం లేదు. వీరిని అరెస్టు చేయడంలో రేవంత్ రెడ్డి ఎందుకు భయపడుతున్నారో సమాధానం చెప్పాలి' అని రఘునందన్ రావు ప్రశ్నించారు.



## ఎయిమ్స్‌లో చేరిన ఉపరాష్ట్రపతి

- జగదీప్ ధన్ ఖడ్ ను పరామర్శించిన ప్రధాని మోదీ



**చట్టం న్యూఢిల్లీ:** ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ ఎయిమ్స్‌లో చేరారు. ఆదివారం ఆయన ఛాతి నొప్పితో బాధపడినట్లు తెలుస్తోంది. దీంతో ఆయన్ను తెల్లవారుజామున 2 గంటలకు ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌కు తీసుకెళ్లారు. కార్డియాలజీ విభాగాధిపతి డాక్టర్ రాజీవ్ నారంగ్ ఆధ్వర్యంలో ఆయనకు చికిత్సను అందిస్తున్నారు.

**ప్రధాని పరామర్శ**

ప్రధాని నరేంద్ర మోదీ ఢిల్లీలోని ఎయిమ్స్ ఆస్పత్రికి వెళ్లారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ విషయాన్ని ప్రధాని మోదీ స్వయంగా 'ఎక్స్'లో పోస్టు చేశారు. జగదీప్ ధన్‌ఖడ్ ఆరోగ్యంగా ఉండాలని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆదివారం తెల్లవారు జామున 2గంటల సమయంలో ఛాతిలో నొప్పి రావడంతో జగదీప్ ధన్‌ఖడ్‌ను ఆస్పత్రిలో చేర్పించిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఆయన్ను ఎయిమ్స్‌లోని క్రిటికల్ కేర్ యూనిట్ (సీసీయూ)లో ఉంచి కార్డియాలజీ విభాగాధిపతి డాక్టర్ రాజీవ్ నారంగ్ ఆధ్వర్యంలో చికిత్స అందిస్తున్నారు. ఈ సమాచారం తెలుసుకున్న ప్రధాని మోదీ ఆస్పత్రికి వెళ్లి ఆరోగ్యంపై ఆరా తీశారు. మరోవైపు, ఈ ఉదయాన్నే కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి జేపీ నడ్డా ఆస్పత్రికి వెళ్లి ఉపరాష్ట్రపతి ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకున్నారు.

## అడ్డగోలుగా అక్రమ వెంచర్లు

- అనుమతులు లేకుండానే ప్లాట్లు
- ఇళ్లు లేకున్నా ఇంటినెంబర్లపై రిజిస్ట్రేషన్లు
- సిమెంటు పోల్స్ పాతి వ్యవసాయ భూముల్లో వెంచర్లు
- రాష్ట్రవ్యాప్తంగా చాలా పట్టణాల్లో రియల్ దందా



**చట్టం , నెట్ వర్క్:** రాష్ట్రంలో అక్రమ వెంచర్ల వ్యవస్థకు అడ్డూ అదుపు లేకుండా పోయింది. వ్యవసాయ భూములను గుంటలుగా రిజిస్ట్రేషన్ చేయించుకొని సిమెంటు పోల్స్ పాతి వ్యవసాయ భూముల్లోనే వెంచర్లు వేస్తూ.. ప్లాట్లు విక్రయిస్తున్నారు. అడ్డు వస్తున్న అధికారుల జేబులు నింపుతూ ముందుకెళ్తున్నారు. పైసా పైసా కూడపెట్టి స్థలాలను కొనుగోలు చేసిన వ్యక్తులు రిజిస్ట్రేషన్ కోసం ఒత్తిడి తెస్తే పుర, పంచాయతీ అధికారుల సహకారంతో ఇంటి నంబర్లు తీసుకుని (ఇళ్లు లేకున్నా) రిజిస్ట్రేషన్ కానిచ్చేస్తున్నారు. మరికొందరు నాలా అనుమతులు తీసుకుని గుంటల్లో రిజిస్ట్రేషన్లు చేయించుకుంటున్నారు. రాష్ట్రంలోని అన్ని ఉమ్మడి జిల్లా కేంద్రాలతోపాటు, రెవెన్యూ డివిజన్ పట్టణాల్లో నిత్యం ఈ అక్రమ వెంచర్లు రూ.లక్షలు చేతులు మారుతున్నాయి. బహిరంగంగా సిమెంటు పోల్స్ పాతి వ్యవసాయ భూముల్లో వెంచర్లు వేస్తున్నా.. సంబంధిత అధికారులు చూసీ చూడనట్లు ఉండటంతో సామాన్యులు నష్టపోతున్నారు.

**గుంటల్లో..**

వ్యవసాయ భూముల్లో ఎలాంటి అనుమతులు లేకుండా వెంచర్లు వేస్తున్న వ్యక్తులు గుంటల్లో భూములను విక్రయిస్తున్నారు. నాలా అనుమతి తీసుకుని రెండు, మూడూ గుంటల విస్తీర్ణంలో రిజిస్ట్రేషన్ చేయించుకుంటున్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని కాగజ్‌నగర్, ఆసిఫాబాద్, మంచిర్యాల, వాంకిడి, ప్రాంతాల్లో ఇలాంటి దందా జోరుగా సాగుతోంది. మంచిర్యాల జిల్లాలో ముఖ్యంగా చెన్నూరు జైపూర్, భీమారం, దండేపల్లి, లక్షెట్టిపేట్ మండలాల్లో పదుల సంఖ్యల్లో డీటీసీపీ లేని వెంచర్లు ఉన్నాయి. పురపాలక పరిధిలో టీపీఓ (టౌన్ ప్లానింగ్ అధికారి), పంచాయతీల్లో(డీటీసీపీ) అధికారులు వీటి అనుమతుల విషయంలో పర్యవేక్షణ చేయాలి. చాలా చోట్ల వీరి ఉనికే కనపడదు. అందినకాడికి దండుకుని కళ్లు మూసుకోవడంతో పల్లెల్లో, పట్టణాల్లో ఇబ్బడిముబ్బడిగా వెంచర్లు వెలుస్తున్నాయి. మంచిర్యాల జిల్లాలో 42 వరకు వెంచర్లు ఉండగా అనుమతులు ఉన్నవి కేవలం ఎనిమిది మాత్రమే. కుమురం భీం జిల్లాలో 36 వెంచర్లు ఉండగా, డీటీసీపీ అనుమతులు ఆరింటికే ఉన్నాయి. కుమురం భీం జిల్లాలో భాగ్యనగర్ కాలనీ సమీపంలో వెంచర్ వేసిన వ్యక్తి పుర అధికారులను మచ్చిక చేసుకుని ఇంటి నంబర్లు పొందాడు.

**నల్గొండ జిల్లాలో..**

ఉమ్మడి నల్గొండ జిల్లాలో కూడా పెద్ద ఎత్తున అక్రమ వెంచర్లు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి. తిరుమలగిరి (సాగర్) మండల కేంద్రంలోని సర్వే నెంబర్లు 397,403,499,771 లోని ప్రభుత్వ,అసైన్డ్ భూములు అన్యాక్రాంతం అవుతున్నాయని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఈ సర్వే నెంబర్లలో అక్కడక్కడ ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం మైనట్టు పలు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. వ్యవసాయ వ్యవసాయేతర భూములలో కొత్తగా వెంచర్లు ఏర్పాటు చేయాలంటే నాలా పర్మిషన్ తీసుకోవాల్సి ఉంటుంది. అక్రమ సంపాదనకు అలవాటు పడిన అక్రమార్కులు ప్రభుత్వం సూచించిన నియమ నిబంధనలు తుంగలో తొక్కుతున్నారు. మండల కేంద్రంలో ఎమ్మార్వో ఆఫీస్ పరిసర ప్రాంతాల్లో ఉన్న మధ్యవర్తులు భూములు రిజిస్ట్రేషన్, మార్పులు చేర్పులు, రెవిన్యూ పత్రాలు ఇప్పించేందుకు అధిక రుసుము వసూలు చేస్తున్నట్టు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇది ఓ దందా కేంద్రంగా వ్యవహారం జరుగుతున్నట్టు బాహటంగానే పలువురు చర్చించుకుంటున్నారు. దీనికి రెవెన్యూ ఆఫీసులో పనిచేస్తున్న వారు సహాయ సహాకారాలు అందిస్తున్నట్టు చర్చ సాగుతోంది.

**హనుమకొండ జిల్లాలో..**

హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలంలోని ఉనికిచర్ల జాతీయ రహదారి పక్కన ఉన్న వ్యవసాయ భూమిని కొందరు అక్రమ వెంచర్‌గా ఏర్పాటు చేశారు. అందులో 43 ప్లాట్లు చేసి గజానికి రూ.15 వేల చొప్పున అమ్మకాలు జరుపుతున్నారు. అయినా ఎలాంటి పర్మిషన్స్ లేని వెంచర్ పై అధికారులు చర్యలు తీసుకోవడమే మరిచారు. ఎన్‌హెచ్ 163 నాలుగు లైన్ల జాతీయ రహదారి ఉండడంతో ఈ ప్రాంతంలోని భూముల ధరలను అమాంతం పెంచారు. దీంతో రియల్ మాఫియాదారులు పర్మిషన్స్ తీసుకోకుండానే అమ్మకాలకు పెడుతున్నారు.

## అర్ధరాత్రి అకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మార్వో



**చట్టం రెంజల్ :** రెంజల్ మండలంలో నీలా ఖజానా కుంట, నీలవాగును శనివారం అర్ధరాత్రి రెంజల్ ఎమ్మార్వో శ్రవణ్ కుమార్ మండల కార్యాలయ సిబ్బందితో ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఖజానా కుంట చెరువు నుండి అధికారుల అనుమతులు లేకుండా అక్రమంగా తవ్వకాలు చేపట్టినట్లయితే ఎంతటి వారినైనా ఉపేక్షించలేదని ఎమ్మార్వో హెచ్చరించారు. నీలా వాగు నుండి ఇసుకను అధికారుల అనుమతితో పొంది ప్రభుత్వ పనులు కాకుండా ప్రైవేటు వ్యక్తులకు అమ్మినట్లు తన దృష్టికి వచ్చినట్లయితే కఠిన చర్యలు తప్పవని తెలిపారు. ఖజానా కుంట నుండి మొరమును అధికారుల అనుమతులు లేకుండా తవ్వకాలు చేపట్ట రాదని తెలిపారు. తవ్వకాలు చేపట్టినట్లయితే సంబంధిత టిప్పర్, ట్రాక్టర్ల యజమానులపై చట్టరీత్యా తగు చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ గౌతమ్, కార్యాలయ, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ఆహ్మదిపూర్ గ్రామంలో ఘనంగా కోటి తలంబ్రాల దీక్ష

- 2గంటల పాటు రామనామ స్మరణ చేయించి వడ్లను ఓలిపించిన సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజు -
- మా గ్రామానికి తలంబ్రాలు రావడం ఆనందంగా ఉందంటున్న భక్తులు -



**చట్టం, సిద్దిపేట (దుబ్బాక) :** శ్రీరామనవమికి భద్రాచల సీతారాముల కళ్యానానికి 250కిలోల గోటి తలంబ్రాలు అందించాలనే సంకల్పానికి గ్రామ, గ్రామాన శ్రీకారం చుట్టింది, సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలోని శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ ఆధ్వర్యంలో శనివారం నాడు ఆహ్మదిపూర్ గ్రామంలో భక్తులు పెద్ద ఎత్తున రామాలయంకు చేరుకొని గోటితో వడ్లను ఓలిచారు. సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజు రెండు గంటల పాటు రామనామ స్మరణ చేయించి రామనామం గురించి, భద్రాచల గోటి తలంబ్రాల యొక్క పవిత్రత గురించి అందరికీ జెలియజేశారు. భక్తులందరు వడ్లను ఓలిచి అక్కడే రామకోటి రామరాజుకు అందజేశారు. అనంతరం భక్తులు మాట్లాడుతూ మెదటి సారిగా మా గ్రామానికి గోటి తలంబ్రాలు రావడం మాకు చాలా ఆనందంగా ఉందని ప్రతి సంవత్సరం ఇలాంటి అవకాశం కల్పించాలని భక్తులు రామకోటి రామరాజును కోరారు. మేము భద్రాచలం వెళ్లలేక పోయిన కూడా మేము చేతులతో ఓలిచిన ఈ గోటి తలంబ్రాలు వెళ్లడం ఆనందంగా ఉందని భక్తులు సంతోషాన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో రామాలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## జిల్లా గ్రంథాలయాల అభివృద్ధి తన లక్ష్యం..

- చైర్మన్ ఏ .రాజారెడ్డి



**చట్టం ధర్పల్లి:** జిల్లాలోని గ్రంథాలయాలను అదునికరించి అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని ,జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ ఏ .రాజారెడ్డి పునరుద్ఘాటించారు. ఆదివారం ధర్పల్లి మండల కేంద్రంలోని శాఖ గ్రంథాలయాన్ని ఆయన పరిశీలించరు. ఇటీవల శాఖ గ్రంథాలయ మౌలిక సదుపాయాల కల్పన కోసం ఐదు లక్షల రూపాయలను మంజూరు చేశారు. మరమ్మతు పనులు ముగియడంతో గ్రంథాలయ పరిశీలనకు వచ్చిన ఆయనను దర్పలి మండల కాంగ్రెస్ నాయకులు సింగల్ విండో చైర్మన్ చిన్నారెడ్డి శాలువా కప్పి పూలమాలవేసి ఘనంగా సన్మానించారు. అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రూరల్ నియోజకవర్గంలో ఇందాల్ వై తదితర గ్రామాల్లో నూతన గ్రంథాలయాల ఏర్పాటు, సిరికొండలో గ్రంథాలయ నిర్మాణానికి స్థల పరిశీలన ,జిల్లాలో కొత్త మండలాల్లో గ్రంథాలయాల ఏర్పాటు జిల్లా గ్రంథాలయ న్ని డిజిటలీకరణ చేయడం, తదితర పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. గ్రంథాలయాల్లో పా టకుల కోసం గ్రూపు 1 2 3 4 తదితర పోటీ పరీక్షల సంబంధించిన పుస్తకాలను అందుబాటులో ఉంచామన్నారు. ధర్పల్లి గ్రంథాలయానికి వైఫై, నాలుగు కంప్యూటర్లు, ఏసీ కూలర్లు, సీసీ కెమెరాలు ,తక్షణమే బిగించాలని గ్రంథపాలకుడు కిషన్ ను ఆయన ఆదేశించారు. తాను పాఠకులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని, తనకు చిన్న ఫోన్ కాల్ చేసినా స్పందించి సమస్యలు పరిష్కరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సిహెచ్. నరసయ్య, ఎం. గంగారెడ్డి,సురేందర్ గౌడ్, పుప్పాల సుభాష్ ,సిహెచ్ .శ్రీనివాస్ ,బొక్కల బాలయ్య ,దాసు ,హమీద్, పోతరాజు, ప్రవీణ్ ,బాలు నాయక్, నౌసీ, దత్తు నాయక్, తదితరులు పాల్గొన్నారు

## నూకల ఉషా రెడ్డి ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు



**చట్టం, భూపాలపల్లి ప్రతినిధి :** ప్రవాసీ రెడ్డి పేరెంట్స్ మహిళా కమిటీ ఆధ్వర్యంలో హన్మకొండ లోని ఐశ్వర్య కన్వెన్షన్ లో మహిళా దినోత్సవ వేడుకలు అంబరాన్ని అంటాయి. ఈ సారి ప్రవాసీ రెడ్డి మహిళా విభాగం మదర్స్ కమిటీ ని పూర్తి స్థాయిలో జాగృతం చేసి డాన్స్ పాటలు ప్రసంగాలు చేపిస్తూ గతవారం రోజుల నుండి మహిళా దినోత్సవ వేడుకలు పెద్ద ఎత్తున జరిగేలా తమ శక్తి వంచన లేకుండా కృషి చేశారు. మహిళా విభాగము ఎలాంటి కార్యక్రమం చేపట్టినా ఉషా రెడ్డి పాత్ర ఎనలేనిది అందరితో కలుపు గోలుగా ఉంటూ మహిళా వేడుకలు కు అందరిని ఆహ్వానించి అందరిచే మనస్పూర్తిగా ప్రేమగా ఆప్యాయంగా మాట్లాడే ఉషా రెడ్డి ప్రవాసీ రెడ్డి పేరెంట్స్ మదర్స్ కమిటీకి ఆదర్శంగా నిలుస్తూ వున్నారని ప్రవాసి మదర్స్ కమిటీ తెలిపింది. రాబోయే రోజుల్లో మరెన్నో మంచి కార్యక్రమాలు చేపట్టాలని కోరారు.

## లోటస్ కిట్టి ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు



**చట్టం, భూపాలపల్లి ప్రతినిధి :** హన్మకొండ ఆదర్శ కాలనీలో మహిళా దినోత్సవ వేడుకలు అంగ రంగ వైభవంగా నిర్వహించారు. కేకు కత్తిరించి వేడుకల కార్యక్రమ్సం జరిగింది. పాటలు ఆటలుతో ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమములో లోటస్ కిట్టి ప్రతినిధులు పాశం రజిత దేవి, శైలజా, సరిత, స్వర్ణ, భాగ్య లక్ష్మి, మంజుల, సుజాత, రజిత, లక్ష్మి తదితరులు ఉన్నారు.

## ఘనంగా కామ్రేడ్ రావన్న తొమ్మిదవ వర్ధంతి వేడుకలు



**చట్టం రెంజల్ :** రెంజల్ మండలం బోర్గం లో కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్( రావన్న) తొమ్మిదో వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర నాయకులు నడిపినాగన్న మాట్లాడుతూ రావన్న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సిపిఐ ఎంఎల్ ప్రజాపంథ న్యూ డెమోక్రసీ పార్టీకి ఆకర్షితులై 1969లో విలువైన డిగ్రీ చదువును మధ్యంతరం వదులుకొని కామ్రేడ్ బత్తుల వెంకటేశ్వరరావు తో కలిసి పని చేశారు. (రావన్న) రెండు దశాబ్దాల పైగా రాష్ట్ర కార్యదర్శిగా, కేంద్ర కమిటీ నాయకుడిగా, ఖమ్మం వరంగల్ పశ్చిమగోదావరి, ఏజెన్సీ ఉద్యమానికి పునాదులు వేసిన ఘనత కామ్రేడ్ రాయల సుభాష్ చంద్ర బోస్ అని గుర్తు చేశారు. ప్రజా పంథ ఉద్యమం కోసం కామ్రేడ్ చంద్రపుల్లారెడ్డి రాయ నరసయ్య, గడ్డ వెంకట్రామయ్య తో కలిసి ఏజెన్సీ బాధ్యతలు తీసుకున్నారు. 1970 72లో 50 సంవత్సరలు పాటు రహస్యంగా తన విలువైన జీవితాన్ని గడుపుతూ పార్టీకి ఎలాలేని సేవలందించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పార్వతీ రాజేశ్వర్, మండల అధ్యక్షులు వడ్డెన్న, మండల కార్యదర్శి షేక్ నసీర్, మిద్దెపెద్దులు, పశువుల సంతోష్, సిద్ధ పోశెట్టి, పసుల లక్ష్మణ్, మన్నె పోశెట్టి, తదితరులు పాల్గొన్నారు.

# సాగునీరు లేక ఎండిపోతున్న పంటలు

- జాడలేని వ్యవసాయ అధికారులు
- ట్యాంకర్ ద్వారా నీటిని సరఫరా చేస్తున్న రైతు
- ఎండిపోయిన వరి పొలాలను పరిశీలించిన బిజెపి జిల్లా అధ్యక్షులు దినేష్ కుమార్



**చట్టం ఇందల్వాయి :** ఇందల్వాయి మండలంలోని ఎల్లారెడ్డిపల్లి, హన్సన్ పల్లి గ్రామంలో వేసిన వరి పొలాలు ఎండిపోతున్నాయి. భూగర్భ జలాలు అడుగంటటంతో నీరు లేక వరి పొలాలు ఎకరాల కొద్ది ఎండిపోయిన సంఘటన నెలకొంది, దీంతో చేతికొచ్చే పంట రాకుండా పోతుందని రైతు రాజు మనోవేదనకు గురయ్యాడు, ఈ యొక్క సంఘటన స్థలానికి చేరుకున్న బిజెపి జిల్లా అధ్యక్షులు కులాచారి దినేష్ కుమార్ ఎండిపోయిన వరి పంట పొలాలను పరిశీలించారు. అనంతరం రైతు రాజు మాట్లాడుతూ మండలంలోని వివిధ గ్రామాలకు కెనాల ద్వారా నీటిని సప్లై చేయమని గత పాలకులకు అనేకమార్లు కోరిన ఎవరు పట్టించుకున్న నాధులే లేరని ఆవేదన వ్యక్తం చేశారు. తను వేసుకున్న పంట పొలం దాదాపు 5 ఎకరాల వరకు ఉంటుందని దీనిలో మూడు బోర్లు వేసిన ఒక చుక్క నీరు కూడా రావడంలేదని దీంతో పంట పూర్తిగా నేలమట్టం అయిందని అన్నారు. ట్యాంకర్ ద్వారా నీరు పారించడానికి తనపైన తన కుటుంబం పైన చాలావరకు భారం పడుతుందని అన్నారు. ఇప్పటికైనా ఉన్న ప్రభుత్వం పట్టించుకోని కెనాల్ల ద్వారా రైతులను నీరు ఇచ్చి ఆదుకోవాలని కోరారు. బిజెపి మండల అధ్యక్షులు లోలం సత్యనారాయణ మాట్లాడుతూ గత బిఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాల హయంలో చాలావరకు రైతులు తమ సమస్యలను పరిష్కరించాలని రోడ్లపైకి వచ్చి ధర్నాలు, రాస్తారోకోలు చేసిన ఇలాంటి ఫలితం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వాలు పాపమే ఈరోజు రైతులకు శాపంగా మారిందన్నారు. రైతుల పక్షాన నిలబడి ఎలాంటి ఆటంకాలు జరగకుండా కెనాల్ల ద్వార సాగునీరు అందించే ప్రయత్నం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రైతులు పెద్ద మొత్తంలో రోడ్లపై వచ్చి ధర్నాలు, రాస్తారోకోలు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. రైతుల పొలాలు ఇంత పెద్ద మొత్తంలో ఎండిపోతున్నా ఏవోలు, ఏఈవోలు పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. ఏ రైతు పొలంకు ఎంతవరకు నష్టం జరిగిందనేది ఇప్పటివరకు లెక్కలు తీయకపోవడం చాలా బాధాకరమన్నారు. ఇప్పటికైనా ఏవోలు, ఏఈవోలు రైతుల ఇంటింటికి తిరిగి లెక్కలు తీసి ప్రభుత్వానికి నివేదిక అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు, బిజెపి నాయకులు, శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు చేయూత

- ప్రజా ట్రస్ట్ చైర్మన్ మోహన్ బోస్లే రావు పటేల్



**చట్టం, ముధోల్ :** ముధోల్ నియోజకవర్గం ప్రజలకు మోహన్ రావు ప్రజా ట్రస్ట్ తరపున సాయం చేయడానికి మోహన్ రావు ప్రజా ట్రస్ట్ చైర్మన్ బోస్లే మోహన్ రావు పటేల్ అండగా ఉంటుంది ఏదైనా ప్రమాదం జరిగిన ప్రజా ట్రస్ట్ కు సంప్రదించండి అని పేర్కొన్నారు. ముధోల్ నియోజకవర్గం రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు ప్రజా ట్రస్ట్ చైర్మన్ బోస్లే మోహన్ రావు పటేల్ ముధోల్ నియోజకవర్గం ప్రజలకు మోహన్ రావు ప్రజా ట్రస్ట్ తరపున ఇండ్లు కాలిపోయిన వాళ్లకు రెండు రోజుల్లో ఇల్లు కట్టించారు ఏదైనా సంఘటన జరిగితే వాళ్ల కుటుంబానికి పదివేల సాయం చేస్తున్నారు. తరోడ గ్రామంలో 8 9 10వ పాఠశాల పాఠశాల మంజూరు కావడంతో వాళ్లకు స్థలం లేకపోవడం టీచర్లు వచ్చి మోహన్ రావు పటేల్ ప్రజా ట్రస్ట్ చైర్మన్ సార్ దగ్గర వచ్చి సర్ పాఠశాల కోసం ఒక చిన్న ప్లాటు అడిగారు నేను ఒక్క ప్లాట్ ఇవ్వను నిరుపేద విద్యార్థుల కోసం వాళ్లు చదువు మంచి భవిష్యత్తు ఉండాలని మంచి ఆలోచనతో కోటి రూపాయలకు సంబంధించిన ఒక్క ఎకరం భూమి ఇస్తాను చెప్పడంతో అదే రోజు పాఠశాలకు ఆ భూమిని రాసి ఇచ్చారు. ముధోల్ నియోజకవర్గంలో పదవ తరగతి పరీక్షలు రాయనున్న విద్యార్థులకు ప్రతి పాఠశాలకు వెళ్లి ఎగ్జామ్స్ ప్యాడ్ పంపిణీ చేశారు. ముధోల్ నియోజక ప్రజలకు అబ్దుల్లాపూర్ లో ఐదు కిలోమీటర్ల దూరం కెళ్ళి నడుచుకుంటూ వస్తున్న సార్ ఎగ్జామ్స్ దగ్గరపడ్డాయి నేను ఐదు కిలోమీటర్లు నడుచుకుంటూ వస్తున్న సార్ ఎగ్జామ్స్ సమయానికి పాఠశాలకు చేరుకోలేక ఇబ్బందిగా ఉంది సార్ అంటే చెప్పు తమ్ముడు నీకేం కావాలి ఆ విద్యార్థి మోహన్ రావు పటేల్ సార్ ను ఒక విషయం చెప్పాడు సార్ నాకు ఏమీ లేదు ఐదు కిలోమీటర్లు నడుచుకుంటూ రావడం ఇబ్బందిగా ఉంది నాకు ఒక సైకిల్ ఇవ్వండి సార్ అని కోరడంతో కొన్ని గంటల్లోపు ఆ విద్యార్థికి సైకిల్ ఇవ్వడం జరిగింది. ముధోల్ నియోజకవర్గంలో ఎన్నో సేవా కార్యక్రమంలో చేస్తున్న మోహన్ రావు ప్రజా ట్రస్ట్ చైర్మన్ ముధోల్ నియోజకవర్గం అండగా ఉంటుంది ఆపద వస్తే మోహన్ రావు, ప్రజా ట్రస్ట్ చైర్మన్ అండగా ఉంటుంది ముధోల్ మోహన్ రావు పటేల్, ప్రజా ట్రస్ట్ చైర్మన్ భైంసా బోస్లే మోహన్ రావు పటేల్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు

## భైంసా మున్సిపాలిటీ పై బిజెపి జెండా ఎగరవేస్తాం

- కష్టపడ్డ కార్యకర్తలకు గుర్తింపు ఉంటుంది
- ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్



**చట్టం, భైంసా :** భైంసా మున్సిపాలిటీ పై కాషాయ జెండా ఎగరవేయడమే తమ లక్ష్యమని వచ్చే ఎన్నికల్లో మున్సిపల్ చైర్మన్ పీఠాన్ని కచ్చితంగా దక్కించుకుంటామని ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ అన్నారు. రెండు ఎమ్మెల్సీ ఎన్నికల విజయంతో బిజెపి పట్టణ కమిటీ నాయకులు ఆదివారం అధ్యక్షులు ఎనపోతుల మల్లేష్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ను సన్మానించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. భైంసాలో మున్సిపాలిటీ పై బిజెపి జెండా ఎగరవేయడం, కార్యకర్తల ఎన్నో సంవత్సరాల కల, అని అందుకు అనుగుణంగా ముందుకు సాగుతానన్నారు. తాను ఎమ్మెల్యే అయ్యాక ఇక్కడ జరిగిన ఎన్నికల్లో ప్రతిసారి బిజెపికి మెజార్టీ వచ్చిందని ఈ సందర్భంగా ఓటర్లకు, కష్టపడ్డ నాయకులకు కార్యకర్తలకు, కృతజ్ఞతలు తెలియజేశారు. కష్టపడిన వారికి బిజెపి పార్టీ ఖచ్చితంగా గుర్తిస్తుందన్నారు. బిజెపి పట్టణ అధ్యక్షులు మల్లేష్ మాట్లాడుతూ తమ నాయకుడు అన్న మాట ప్రకారం రెండు ఎమ్మెల్సీ స్థానాలకు కైవసం చేసుకున్నామని, ఇదే మాట ప్రకారం కష్టపడి మున్సిపల్ పీఠాన్ని కైవసం చేసుకుంటామన్నారు. సన్మాన కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బి గంగాధర్, ఎమ్మెల్సీ ఎన్నికల కన్వీనర్ బండారి దిలీప్, మాజీ కౌన్సిలర్ గౌతమ్, పోషెట్టితో పాటు పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ కలప దందాని నియంత్రించేదెవరు...?



- అటవీ సంపదను కొల్లగొడుతున్న అక్రమార్కులు
- పట్టించుకోని ఫారెస్ట్ అధికారులు
- కాసులు కురిపిస్తున్న కలప వ్యాపారం

**చట్టం న్యూస్ జహీరాబాద్:** అడవుల సంరక్షణకు ప్రభుత్వాలు పనిచేస్తుంటే అక్రమార్కులు మాత్రం ధనార్జనే ధ్యేయంగా కలపను అక్రమంగా తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గంలో ఫారెస్ట్ అధికారుల నిఘా లేకపోవడం వల్లనే కలప అక్రమ రవాణా జోరుగా సాగుతున్నదనే మాటలు వినిపిస్తున్నాయి. జహీరాబాద్ పట్టణంలో పట్టపగలే పెద్ద పెద్ద మొద్దులను లోడ్ చేసి అక్రమంగా తరలిస్తుంటే ఫారెస్ట్ అధికారులు చోద్యం చూస్తున్నారని, కనీసం పర్యవేక్షణ లేకపోవడం ఏమిటని వాపోతున్నారు. ఒక వైపు రాష్ట్ర ప్రభుత్వం వనమహోత్సవాల పేరిట మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపడుతుంటే మరోవైపు పెరిగిన చెట్లను నరికి ధనార్జనే ధ్యేయంగా రవాణా చేస్తున్నారు. మానవ మనుగడకు వృక్ష సంపద ఎంతో ముఖ్యం. కానీ, ఆ విషయాన్ని విస్మరించిన కలప వ్యాపారులు సహజ వృక్ష సంపదను సర్వనా శనం చేస్తున్నారు. చెట్లను నరకాలంటే అటవీ అధి కారుల అనుమతి తప్పనిసరి. అడవులను రక్షించడంతోపాటు వాతావరణ సమస్యలు రాకుండా కాపాడేందుకు ప్రభుత్వం వాల్టా చట్టం రూపొందించింది. చెట్లను నరికి వేయాలంటే అటవి, రెవిన్యూ శాఖలతో పాటు సంబంధిత గ్రామపంచాయతీ నుండి తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలి. అక్రమ కలప వ్యాపారులు రాత్రి, పగలు తేడా లేకుండా చెట్లను నరికి ఏమాత్రం భయం లేకుండా ట్రాక్టర్లలో, లారీలలో, ఇతర ప్రాంతాలకు తరలిస్తున్న అధికారుల నిఘా కరువైంది. కలపను అధిక ధరలకు విక్రయిస్తూ అందినకాడికి దండుకుంటున్నారు. అటవీ శాఖలోని కొందరు అధికారులు అక్రమాలను తమ ఆదాయ వనరులుగా మార్చుకుంటున్నరనే ఆరోపణలు కూడా ఉన్నాయి. ఈ క్రమంలో అటవీ సంపద కొల్లగొడుతున్న వ్యక్తులను అడ్డుకోవడానికి బదులు ప్రోత్సహిస్తున్నారు. జహీరాబాద్ సెక్షన్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న ఏ ఒక్క అధికారి ఒకరు కలప అక్రమ రవాణాను నియంత్రించకపోవడం, పర్మిషన్లు లేని ఆయిల్, కొవ్వ, ఇటుక బట్టీల పైన చర్యలు తీసుకోకుండా మామూళ్ల మత్తులో పడి క్షేత్రస్థా యిలో అక్రమార్కులతో అవగాహన చేసుకొని అందినకాడికి దండుకుంటున్నాడరనే గుసగుసలు వినిపిస్తున్నాయి. జహీరాబాద్ అధికారి విధులు నిర్వహిస్తున్న క్షేత్ర పరిధిలో నరికివేత ఎక్కువ జరుగుతున్నది. వీటిని అక్రమంగా నరికి ట్రాక్టర్ల, లారీల ద్వారా రవాణా చేస్తున్న వ్యక్తుల నుంచి మామూలు వసూలు చేస్తున్నట్లు సమాచారం. ఇప్పటికైనా ఫారెస్ట్ ఉన్నతాధికారులు స్పందించి కలప అక్రమ రవాణను అరికట్టి విధుల పట్ల నిర్లక్ష్యంగా ఉన్న అధికారులపైనా తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## వివాహ వేడుకలో పాల్గొన్న మార్కెట్ కమిటీ చైర్మన్



**చట్టం, ఎల్లారెడ్డి :** ఎల్లారెడ్డి పట్టణ కేంద్రానికి చెందిన తోటవార్ పద్మ కుమారుడు తోటవార్ ధన్ రాజ్ వివాహ వేడుక పట్టణ కేంద్రంలోని ముత్యపు రాఘవులు కళ్యాణ మండపంలో ఘనంగా నిర్వహించారు. ఈ వివాహ వేడుకలో మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత వెంకట్రాం రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ హాజరై వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. వీరితో పాటు మాజీ జడ్పీటీసీ సామెల్, తిమ్మారెడ్డి మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, సొసైటీ వైస్ చైర్మన్ ప్రశాంత్ గౌడ్, బిక్కనూరు గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సంజీవ రెడ్డి తదితరులున్నారు.


## కోటి తలంబ్రాల దీక్ష అమోఘం

- ఎమ్మెల్సీ వంటేరు యాదవరెడ్డి
- కోటి తలంబ్రాల దీక్షలో పాల్గొన్న ఎమ్మెల్సీ దంపతులు



**చట్టం, సిద్దిపేట (దుబ్బాక):** భద్రాచల సీతారాముల కళ్యానానికి అందించే కోటి తలంబ్రాల దీక్షలో ఆదివారం నాడు ఎమ్మెల్సీ వంటేరు యాదవరెడ్డి దంపతులు పాల్గొని రామనామ స్మరణ చేస్తూ గోటితో వడ్లను ఓలిచారు. అనంతరం సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలోని శ్రీరామ కోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు అందజేసి రామభక్తిని చాటుకున్నారు. ఆ తర్వాత ఎమ్మెల్సీ యాదవరెడ్డి మాట్లాడుతూ మా చేతులతో ఓలిచిన ఈ గోటి తలంబ్రాలు భద్రాచల కల్యానానికి వెళ్లడం సంతోషంగా ఉందన్నారు. ఇలాంటి పుణ్య కార్యక్రమంలో మమ్మల్ని కూడా బాగా స్వాములను చేసిన రామకోటి రామరాజు కృషి, పట్టుదల అమోగం అన్నారు. గ్రామ, గ్రామాన లక్షల మంది భక్తులచే ఓలిపించి 250కిలోల తలంబ్రాలు భద్రాచలం అందించడం అయన రామభక్తికి నిదర్శనం అన్నారు.

## శ్రీ రామదాసు భగత్ విగ్రహ ప్రతిష్టాపన



**చట్టం న్యూస్ మోస్రా / వర్ని :** నిజామాబాద్ జిల్లా వర్ని మండల పరిధిలోని సిద్దాపూర్ తండాలో ఆదివారం నాడు శ్రీ లక్ష్మమ్మ దేవి ఆలయము పక్కన శ్రీరామదాసు భగత్ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవము ఘనంగా నిర్వహించారు. ఈ విగ్రహ ప్రతిష్టాత్మ కార్యక్రమంలో సిద్దాపూర్ తండా, కొకల్ దాస్, చింతల్ పేట్ తాండ, గ్రామ నాయకులు, భక్తులు, కారోబార్లు, తండా పెద్దలు పాల్గొని పెద్ద ఎత్తున కార్యక్రమాలు చేయడం జరిగింది.

## విద్యుత్ ఘాతంతో ఇల్లు దగ్ధం..



**చట్టం, నర్సాపూర్ :** విద్యుత్ షార్ట్సర్క్యూట్తో ఇల్లు దగ్ధమైంది. నర్సాపూర్ G మండలంలోని బుర్గుపల్లి గ్రామానికి చెందిన రాథోడ్ దినేష్ ఇటీవల జరిగిన అగ్నిప్రమాదంలో ఇల్లు పూర్తిగా దగ్ధం అయిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బాధిత కుటుంబన్ని పవార్ రామారావు పటేల్ పరామర్శించారు. అగ్ని ప్రమాదానికి కారణాలు అడిగి తెలుసుకున్నారు. కాలిపోయిన ఇళ్లను పరిశీలించారు. సుమారుగా నగదు 4 లక్షలు, వస్తుసామగ్రి 4 లక్షలు విలువ గల, ఇళ్లు కాలి బూడిదైన వారి కుటుంబం ఆయన వద్ద బోరున విలపించగా ఆయన బాధితులను ఓదార్చారు. వారికి మనోధైర్యం నింపారు. బాధిత కుటుంబనికి, ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా నష్టపహారం అందెల చూస్తానని, వారికీ పక్కా ఇళ్లు మంజూరు చేయాలని ఆయన సంబంధిత అధికారులను సూచించారు.

## ముధోల్ సిడిపిఓ కు సన్మానం



**చట్టం, ముధోల్ :** అంతర్జాతీయ మహిళా దినోత్సవం శుభ సందర్భంగా కలెక్టర్ సమీకృత కార్యాలయం ఏర్పాటు చేసిన మహిళా దినోత్సవం నేపథ్యంలో విధి నిర్వహణలో భాగంగా వృత్తిరీత్యా తమ సేవలను గుర్తించి ముధోల్ సిడిపిఓ సరోజిని కు జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిని నాగమణి చేతుల మీదుగా శాలువా కప్పి మేమంటూ బహూకరించారు. అనంతరం టిడిపి సరజ కు పలువురు సూపర్వైజర్లు కార్యాలయ సిబ్బందితోపాటు ఆయన మండలాల అంగన్వాడీ టీచర్స్ యూనియన్ హెల్పర్స్ తదితరులు అభినందించారు. ఇలాంటి మంచి సేవలను గుర్తించిన జిల్లా యంత్రాంగం మరిన్ని శిఖరాలు అధిరోహించి మంచి మంచి పథకాలు సాధించి ముధోల్ ప్రాజెక్ట్ పేరును నిలబెట్టేలా చూడాలని ఆకాంక్షిస్తూ సిడిపిఓ సరోజిని కు ప్రత్యేక అభినందన కృతజ్ఞతలు తెలిపారు.

## గట్టు రవి మృతి పట్ల సంతాపం వ్యక్తం చేసిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు...



**చట్టం సిద్ధిపేట ప్రతినిధి :** సిద్దిపేట పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపార వేత్త గట్టు రవీందర్ రోడ్డు ప్రమాదం లో మృతి చెందగా ఆయన మృతి పట్ల మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు సంతాపం వ్యక్తం చేసారు. మృతి బాధాకర మని తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.. సిద్దిపేట వైశ్య భవన్ అధ్యక్షునిగ పని చేసారని, వైశ్య సంఘం బలోపేతం కు కృషి చేసారని, నిత్యం సమాజ బాగుకోసం పరితపించే వారని, ఆధ్యాత్మిక ధార్మిక సేవలో ముందు ఉండి, సామాజిక సేవలో భాగస్వామ్యం అవుతు కొండపాక లోని ఆనందం నిలయం, అష్టా దశ అమ్మవారి దేవాలయ, సత్య సాయి ట్రస్ట్ సేవలో ఎంత గానో కృషి చేస్తున్నారని వారి సేవలను కొనియాడారు. ఆయన ఆత్మ కు శాంతి చేకూరాలని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి ని తెలియజేశారు..

## ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ని సన్మానించిన మాజీ మంత్రి హరీష్ రావు

- **నియోజకవర్గ అభివృద్ధి పార్టీ పరిస్థితి పై చర్చించిన హరీష్ రావు**



**చట్టం, శివ్వంపేట :** మెదక్ జిల్లా నర్సాపూర్ శాసనసభ్యురాలు వాకిటి సునీత లక్ష్మారెడ్డి,ని మహిళా దినోత్సవం సందర్భంగా మాజీ మంత్రి హరీష్ రావు, ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలపడం జరిగింది. మాజీ మంత్రి హరీష్ రావు పర్యటన సందర్భంగా పెద్ద ఎత్తున నియోజకవర్గం లోని మాజీ ప్రజా ప్రతినిధులు ,నాయకులు ,కార్యకర్తలు తరలివచ్చి ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి,కి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి హరీష్ రావు ,నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి తో కాసేపు ముచ్చటించారు . నర్సాపూర్ నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో అభివృద్ధి ఎలా ఉందని అడిగారు .అదేవిధంగా టిఆర్ఎస్ పార్టీ అభివృద్ధిపై ఎమ్మెల్యేతో పాటు, అన్ని మండలాల ప్రజా ప్రతినిధులతో సమీక్షించారు .పార్టీ మరింత బలోపేతంగా ఉండేలా దృష్టి సారించా లని, స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించేలా కంకణ బద్ధులై కృషి చేయాల్సిన అవసరం ఉందని హరీష్ రావు సూచించారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ అశోక్ గౌడ్, వైస్ చైర్మన్ నయీమ్ ఉద్దీన్ ,మెదక్ జిల్లా ఎంపీపీల ఫోరం మాజీ అధ్యక్షులు కల్లూరి హరికృష్ణ, నర్సాపూర్, శివ్వంపేట మండల పార్టీ అధ్యక్షులు చంద్రశేఖర్, రమణ గౌడ్, జెడ్పి కోఆప్షన్ మాజీ సభ్యులు మన్సూర్ జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ చంద్ర గౌడ్, ఎంపీపీ మాజీ ఉపాధ్యక్షులు రమాకాంత్ రెడ్డి, నాయకులు మర్రి మహేందర్ రెడ్డి, కొత్తపేట యాదా గౌడ్, మామిడి నర్సారెడ్డి, పంబాల భిక్షపతి తదితరులు ఉన్నారు.

## నూతన కార్యవర్గం ఎన్నిక



**చట్టం కోరుట్ల :** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలో ఈరోజు నిర్వహించిన మోటార్ సైకిల్ వర్క్ షాప్ సొసైటీ ఆధ్వర్యంలో ఎలక్షన్ లు నిర్వహించగా, అధ్యక్షులు గా కటుకం గోవర్ధన్, ఉపాధ్యక్షులు గా వాజీద్, ప్రధాన కార్యదర్శి గా వడ్లకొండ రమేష్, కోశాధికారి గా మండలోజు అంజయ్య, ఎన్నికయ్యారు. అధ్యక్షులు కటుకం గోవర్ధన్ మాట్లాడుతూ తనని నమ్మి రెండవసారి అధ్యక్షులుగా గెలిపించినందుకు మోటార్ సైకిల్ వర్క్ షాప్ సొసైటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలుపుతూ, ఎల్లవేళలా సొసైటీకి అందుబాటులో ఉంటూ సొసైటీ అభివృద్ధికి సహకారం అందిస్తానని పేర్కొన్నారు.

## నల్లపోచమ్మ బోనాలు...



**చట్టం, కొల్చారం :** కొల్చారం మండల పరిధిలోని సంగాయపేట గ్రామంలో ఘనంగా నల్ల పోచమ్మ బోనాలు శివసత్తుల ఆటపాటలతో డోలు వాయిద్యాలతో చిన్న పెద్దలు మా ఊరిని చల్లగా చూడు తల్లి అంటూ ఘనంగా బోనం ఎత్తారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగలగారి మల్లేశం గౌడ్, మండల వైస్ ఎంపీపీ అల్లు మల్లారెడ్డి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆగం గౌడ్, చిన్న గణపురం మాజీ సర్పంచ్ లక్ష్మీపతి, గ్రామ శాఖ అధ్యక్షులు అశోక్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అల్లి చందు, నాయకులు నవాజ్ రెడ్డి, వంగాల వెంకటరామిరెడ్డి,రాంపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు జంగిటి నాగరాజు,కాంగ్రెస్ పార్టీ నాయకులు నర్సింలు, గ్రామ ప్రజలు యువజన నాయకులు పెద్దఎత్తున భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభా పరీక్ష విజేతలకు బహుమతుల ప్రధానం



**చట్టం కామారెడ్డి ప్రతినిధి :** పట్టణంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన పదో తరగతి ప్రతిభా పరీక్షల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. శనివారం సాందీపని జూనియర్ కళాశాలలో సౌత్ క్యాంపస్ ప్రొఫెసర్ అంజయ్య వారికి బహుమతులు అందజేశారు. ప్రైవేట్ పాఠశాల నుంచి మొదటి స్థానంలో అంచిత, రెండోస్థానంలో శ్రీకృప, మూడో స్థానంలో నవతేజ్, ఆహీల్ గోరి, నాలుగో స్థానంలో యుక్తారెడ్డి, ఋషికేష్, శ్రీ విభవ సంస్కృతి, ఐదో స్థానంలో కౌశిక్ యాదవ్, ప్రణవి నిలిచారు. ప్రభుత్వ పాఠశాలల నుంచి శృతి, స్పందన, సుస్మిత, శ్రావణి, గణేష్ నిలిచారు. కార్యక్రమంలో సాందీపని విద్యాసంస్థల డైరెక్టర్ బాలాజీ రావు, టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర నాయకులు నరసింహారావు, డాక్టర్ వేదప్రకాష్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల లెక్చరర్ రమేష్, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ రేణుక, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ముదాం అరుణ్, నాయకులు రాహుల్, నితిన్, మణికంఠ, శ్రీకాంత్, నవీన్ పాల్గొన్నారు.

## వ్యవసాయ శాఖ ఉద్యోగి మృతి



**చట్టం కామారెడ్డి ప్రతినిధి :** అనారోగ్యంతో బాధపడుతూ వ్యవసాయ శాఖ ఉద్యోగి శనివారం రాత్రి మృతి చెందాడు. కామారెడ్డి జిల్లా వ్యవసాయ శాఖలో సీనియర్ అసిస్టెంట్ గా పని చేస్తున్న నవీన్(37) 9 నెలల క్రితం సిద్దిపేట నుంచి కామారెడ్డికి బదిలీపై వచ్చారు. అప్పటి నుంచి అతని ఆరోగ్య పరిస్థితి అంతంత మాత్రంగానే ఉండేదని తోటి ఉద్యోగులు తెలిపారు. దీంతో వ్యవసాయ శాఖ డైరెక్టరేట్ లో డిప్యుటేశన్ కోసం తిరిగినా ఉన్నతాధికారులు పట్టించుకోలేదని సమాచారం. ఆయన మరణం ఉద్యోగులను కలచివేసింది.


# రోజూ వారి మెనూని పక్కాగా అమలు చేయాలి

- **విద్యార్థులు ఉన్నత విలువలతో లక్ష్యాలను సాధించాలి**
- **రెసిడెన్షియల్ పాఠశాలలు, వసతి గృహాల్లో పరిశుభ్రతా చర్యలు చేపట్టాలి**
- **మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



**చట్టం మెదక్ ప్రతినిధి :** రోజువారి మెనూ పక్కాగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. ఆదివారం హవేలీ ఘన్పూర్ మండలంలో మహాత్మ జ్యోతిబా పూలే తెలంగాణ వెనకబడిన తరగతుల బాలికల రెసిడెన్షియల్ స్కూల్ ని కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు. ఈ నేపథ్యంలో పాఠశాలల్లోని వంట గదిని పరిశీలించి, ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, అలాగే వంట సరకులను నిల్వ చేసే గదిని తనిఖీ చేసి, పప్పులను, వంట నూనె, బియాన్ని, కూరగాయలు, ఆకుకూరలు, తదితరాల్లో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని, అలాగే పాఠశాలల్లోని మరుగుదొడ్లు, మూత్రశాలలు, ప్రయోగశాలలు, తరగతి గదులను తనిఖీ చేసి, నిత్యం పరిశుభ్రతా చర్యలు చేపట్టాలన్నారు. ఈ క్రమంలో విద్యార్థుల హాజరు రిజిస్టర్, సరకుల నిల్వ రిజిస్టర్, వార్డెన్స్ హాజరు రిజిస్టర్, తదితరాలను తనిఖీ చేసి, ఈ రిజిస్టర్లలో వివరాలను సరైన విధంగా నమోదు చేయాలని, వాటిని సక్రమంగా నిర్వహించాలని సూచించారు.అదే విధంగా విద్యార్థులతో మమేకమై మాట్లాడి, ఎక్కడ నుంచి వచ్చారు? ఎలా చదువుతున్నారు? ఉదయం అల్పాహారం, మధ్యాహ్న భోజనాన్ని సమయానికి అందిస్తున్నారా? వంటి వివరాలను అడిగి తెలుసుకుంటూ వారి అభ్యసన సామర్థ్యాలను పరీక్షించి, చక్కగా చదువుకొని ఉన్నత విలువలతో తమ లక్ష్యాలను సాధించాలని మార్గనిర్దేశం చేశారు.

## దేవస్థాన స్నానగుండంలో పడి బాలుడు మృతి



**దేవస్థానం సిబ్బంది నిర్లక్ష్యమే ఈ ఘటనకు కారణమా.**

**చట్టం, శివ్వంపేట :** మెదక్ జిల్లా శివ్వంపేట మండలం సికింద్లపూర్ శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం జాతర మహోత్సవాలు ప్రతి ఆదివారం జరుగుతుంటాయి. తెలంగాణ ప్రాంతంలోని పలు జిల్లాల నుండి పెద్ద ఎత్తున భక్తులు తరలివస్తు శ్రీ లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకుంటారు. ఈ దేవస్థానం సికింద్లపూర్ గ్రామపంచాయతీ పరిధి లోని అటవీ ప్రాంతంలో ఉంటుంది. పెద్ద ఎత్తున వస్తున్న భక్తులందరూ దర్శనం అనంతరం, ఈ అటవీ ప్రాంతంలో వంటావార్పు చేసుకుని వన భోజనాలు కూడా చేస్తుంటారు .ఇదిలా ఉండగా ఆదివారం నాడు హైదరాబాద్ నగర శివారులోని శామీర్పేట బాలాజీ నగర్ ప్రాంతానికి చెందిన కరుణాకర్ ( 14 )అనే బాలుడు కుటుంబం, బంధుమిత్రులతో కలిసి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దర్శనానికి వచ్చారు . దర్శనం అనంతరం దేవస్థానం ఎదురుగా ఉన్న స్నానం గుండంలోకి దిగుతుండగా కాలుజారి నీటిలో మునిగి కొద్దిసేపటికి శవమై కనిపించాడు. ఈ సంఘటన జరగగానే దేవస్థానం సిబ్బంది శివ్వంపేట పోలీసులకు సమాచారం ఇవ్వడంతో అంబులెన్స్లో బాలుడి మృతి దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నర్సాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనకు దేవస్థానం పాలకమండలి సిబ్బంది నిర్లక్ష్యమే కారణమని మృతిని బంధువులు ఆరోపిస్తున్నారు. ఈ సందర్భంగా ఈ ఘటనపై సికింద్లపూర్ గ్రామస్తులు ఏనుగు నరసింహారెడ్డి, జాన మల్లేష్, నీరుడు శేఖర్, గంగిరెడ్డి వీరారెడ్డి ,మాట్లాడుతూ దేవస్థానానికి ఆదాయం వస్తున్న భక్తులకు సరైన సౌకర్యాలు కల్పించకపోవడం వల్లనే ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయని వారు అంటున్నారు. వెంటనే అధికార యంత్రాంగం స్పందించి సికింద్లపూర్ దేవస్థానం పాలకమండలి సిబ్బంది నిర్లక్ష్యంపై విచారణ జరపాలన్నారు.

## ఎక్కడో పుట్టి ఎక్కడో పెరిగి ఇక్కడే కలిశాము...



**(చట్టం ప్రతినిధి కామారెడ్డి):** 1978 పదవ తరగతి బి సెక్షన్ బ్యాచ్ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆహ్లాదకరంగా సాగింది. కామారెడ్డి జెడ్పిహెచ్ఎస్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు ఆదివారం బేసిక్ లోని ఫార్మ్ హౌస్ లో కలిశారు. ఈ సందర్భంగా గడిచిన తీపి జ్ఞాపకాలను నెమరువేసుకొని తమ తమ అనుభవాలు, అనుబంధాలు, యోగక్షేమాలు పరస్పరం పంచుకున్నారు. తమ తరగతి గదిలో జరిగిన సంఘటనలు, ఉపాధ్యాయుల బోధనా తీరు తెన్నులు తమదైన శైలిలో ఆవిష్కరించి సంతోషంతో ఊగి పోయారు. ఆటా పాటలతో ఆనందమైన క్షణాలు గడిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ పబ్లిక్ హెల్త్ డిపార్ట్మెంట్ రిటైర్డ్ ఇంజనీర్ ఇన్ చీఫ్ ఆర్. శ్రీధర్, రిటైర్డ్ హెడ్ మాస్టర్ బంధం భూమయ్య, భారత్ డైనమిక్స్ లిమిటెడ్ రిటైర్డ్ సీనియర్ మేనేజర్ సునీల్ కుమార్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు చాట్ల రాజేశ్వర్, పాత బాల్ కిషన్, ట్రాన్స్కో రిటైర్డ్ ఈఈ రామలింగం, ప్రముఖ వ్యాపారులు పార్సి మధుసూదన్, వెంకటరమణ, కస్వ వెంకటేశం, ముప్పారపు రాజేందర్, టౌన్ ప్లానింగ్ డిపార్ట్మెంట్ రిటైర్డ్ అసిస్టెంట్ డైరెక్టర్ భీమ్ రావు, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు రిటైర్డ్ జాయింట్ చీఫ్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ గోజె గంగాధర్, ఉస్మానియా మెడికల్ కాలేజీ ప్రొఫెసర్ డాక్టర్ జి. రమేష్, ఎన్ ఎల్ సి ఐఎల్ చీఫ్ జనరల్ మేనేజర్ చిట్టి మధు, జర్నలిస్ట్ ఇంద్రసేనారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ కంఠం ద్వారా అక్రమ రిజిస్ట్రేషన్



**చట్టం మెదక్ ప్రతినిధి :** మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గంలోని మాసాయిపేట మండల కేంద్రం లోని తమ స్థలం హద్దులను చూపించి పాత ఇంటి పై గ్రామ కంఠం క్రింద గిఫ్ట్ డిడి ద్వారా అక్రమ రిజిస్ట్రేషన్ మండల బిజెపి అధ్యక్షుడు వేణుగోపాల్ చేయించుకోవడం జరిగిందని బాధితులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మాసాయిపేట గ్రామానికి చెందిన చిట్యాల సత్తయ్య కుటుంబానికి సంబంధించిన 277 సర్వే నెంబర్ గల 75 గజాల ఇంటి స్థలాన్ని హద్దులను చూపిస్తూ అదే గ్రామానికి చెందిన చాకలి సత్యనారాయణ తన కుమారుడైన వేణుగోపాల్ ప్రస్తుత బీజేపీ మండల అధ్యక్షుడు 03122024 రోజున గిఫ్ట్ డిడి ద్వారా రిజిస్ట్రేషన్ చేయించాడు ఆదివారం సత్తయ్య కుటుంబ సభ్యులు తమ 75 గజాల ఇంటి స్థలంలో భూమి పూజ నిర్వహిస్తుండగా చాకలి సత్తయ్య కుటుంబ సభ్యులు తమ స్థలంలో ఎలా భూమి పూజ చేస్తారంటూ తమను అడ్డుకోవడంతో గొడవ జరిగింది దీంతో చాకలి సత్యనారాయణ తమ స్థలంలో అక్రమంగా భూమి పూజ చేస్తున్నారంటూ చేగుంట పోలీస్ స్టేషన్ లో తమపై ఫిర్యాదు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు బిజెపి రాష్ట్ర నాయకుల అండదండలతో తమపై అక్రమంగా కేసులు చేయిస్తున్నారు అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. తమకు తెలియకుండా తమ స్థల హద్దులను ఎలా రిజిస్ట్రేషన్ చేయించారంటూ మండిపడ్డారు బోగస్ డాక్యుమెంట్లను సృష్టించి తమ స్థలాన్ని ఆక్రమించుకోవాలని చూస్తున్నారని బాధితులు కన్నీటి పర్యంతమయ్యారు.

## మినీ తిరుపతిలో ఏనుగు పూజలు..



**(చట్టం ప్రతినిధి కామారెడ్డి):** కామారెడ్డి జిల్లా బాన్సువాడ నియోజకవర్గంలోని బీర్కూర్ మండలం తిమ్మాపూర్ గ్రామంలో ఆదివారం తిరుమల తిరుపతి దేవస్థానంలో ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే బాన్సువాడ కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ ఏనుగు రవీందర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి 60 వాహనాలతో ఏనుగు రవీందర్ రెడ్డి అనుచరులు ర్యాలీగా వచ్చి కార్యక్రమానికి హాజరయ్యారు. ఆయన బ్రహ్మోత్సవాలలో పాల్గొని పూజలు కూడా చేశారు. అనంతరం కామారెడ్డిజిల్లారైస్ మిల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కందకుర్తిసంతోష్ నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని వారి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఎండిపోయిన పంటలకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలి




**చట్టం ధర్పల్లి.** భూగర్భ జలాలు అడుగంటిపోయి వేసంగిలో వేసిన పంటలు 50 శాతం మేర ఎండిపోయాయని భజప అధ్యక్షుడు దినేష్ కులాచారి సూచించారు. ఆదివారం ధర్పల్లి మండల కేంద్రం తో పాటు దుబ్బాక గ్రామంలో మండల బిజెపి నాయకులతో కలిసి పర్యటించి ఎండిపోయిన పంట పొలాలను పరిశీలించారు. రైతుల పంట పొలాలు ఎండిపోకుండా ప్రతి ఎకరాకి సాగునీరు అందిస్తాం అన్న ఎన్నికల హామీ ఏమైందని ఆయన ప్రశ్నించారు. ప్రస్తుతం 50 శాతం మేర ఎండిపోయిన పంటలకు రైతు ఆందోళన చెందుతున్నారని ,వారికి నష్టపరిహారం ప్రభుత్వం వెంటనే అందజేయాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు జిర్ర మహిపాల్ బిజెపి మండల నాయకులు పాల్గొన్నారు.

## ఐ లవ్ లింగోజిగూడ లోగో ఆవిష్కరణ



**చట్టం, ఎల్బీనగర్:** లింగోజిగూడా డివిజన్ పరిధిలోని ప్రియదర్శిని పార్క్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన “ఐ లవ్ లింగోజిగూడా” లోగో ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి మరియు స్థానిక కార్పొరేటర్, జిహెచ్ఎంసి ఫ్లోర్ లీడర్ ధర్పల్లి రాజశేఖర్ హాజరై ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ గతంలో 3 అక్టోబర్ 2023 నాగోల్ చౌరస్తా వద్ద వద్ద “ఐ లవ్ నాగోల్” లోగో కాన్సెప్ట్ కు మద్దతుగా ప్రజల అభిప్రాయన్ని ఫేసు బుక్ ద్వారా సెకరించడం జరిగింది.వారి అభిప్రాయం మేరకు నాగోల్ లో అప్పట్లో ఏర్పాటు చేయడం జరిగింది.దానికి మంచి స్పందన రావడంతో అదే ప్రేరణతో ఈరోజు లింగోజిగూడ ప్రియదర్శిని పార్క్ వద్ద “ఐ లవ్ లింగోజిగూడా” లోగోను ఆవిష్కరించడం జరిగింది అన్నారు. స్థానిక కార్పొరేటర్ దర్పల్లి రాజశేఖర్ మాట్లాడుతూ లింగోజిగూడ బ్రిడ్జి త్వరలో నిర్మిస్తామని అన్నారు కార్పొరేటర్ గా గెలిచిన నాటినుండి ఇప్పటివరకు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు, సిసి రోడ్లు డ్రైనేజీలు, పార్కులు, ప్రభుత్వ కార్యాలయాలు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ కాలనీవాసులు ధర్పల్లి రాజశేఖర్ కి ఘన సన్మానం చేశారు . ఈ సందర్భంగా వారందరికీ ధర్పల్లి రాజశేఖర్ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, వివిధ పార్టీల కార్యకర్తలు, అభిమానులు, స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీ వేంకటేశ్వర స్వామి పాత ఆలయంలో అన్నప్రసాదం



**చట్టం సిద్దిపేట ప్రతినిధి :** క్రమ శ్రీ వేంకటేశ్వర స్వామి పాత దేవస్థానం పారుపల్లి వీధి సిద్దిపేట నందు శ్రీ వేంకటేశ్వర స్వామి సేవా సమితి వారి ఆధ్వర్యంలో ఆలయ 55 వ వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగముగా రెండవ రోజు, గో పూజ, మూలమంత్ర హవనం, శ్రీ భూ నీలా సమేత వెంకటేశ్వరస్వామి వార్లకు 108 కళాశాల్లో పంచామృతాలు, సుగంధ ద్రవ్యాకు, పండ్ల రసాలు నింపి వాటికి పూజలు చేసి అభిషేకాలు చేశారు తదుపరి భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు అన్నప్రసాద వితరణ చేశారు, సాయంత్రం ఎదురుకోల్ల కార్యక్రమానికి సిద్ధం చేసుకొని ఎదురుకొల్లు నిర్వహించారు. కార్యక్రమాల్లో సమితి సభ్యులతో పాటు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు అన్నప్రసాదం స్వీకరించారు అని ఆలయ మరియు సేవా సంతో కార్యవర్గం వారి తెలియజేశారు... నేడు సోమవారము ఏకాదశి రోజున శ్రీ భూ నీలా సమేత వెంకటేశ్వర స్వామి వార్ల కళ్యాణంకి పూర్తి ఏర్పాట్లు జరిగాయి అని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని గౌరవ ఆహ్వానం తెలిపారు.

## పుస్తకాలు మన జీవితాల్లో మార్గదర్శకాలు. ఎమ్మెల్యే

- **గ్రామాభివృద్ధిలో మరో ముందడుగు – పాపిరెడ్డిగూడలో లైబ్రరీ నిర్మాణానికి శ్రీకారం**
- **లైబ్రరీ భవనానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే శంకర్**
- **హాజరైన మాజీ జడ్పిటిసి తాండ్ర విశాల**



**చట్టం, షాద్ నగర్ ప్రతినిధి:** గ్రామ ప్రజలకు విద్యా రంగాన్ని మరింత చేరువ చేసేందుకు మరియు పాఠకాభిమానులకు వసతులు కల్పించేందుకు, కేశంపేట్ మండలం పాపిరెడ్డిగూడ గ్రామంలో లైబ్రరీ భవన నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే శ్రీ వీర్లపల్లి శంకర్ మరియు మాజీ జెడ్పిటిసి శ్రీ తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి హాజరై, భూమి పూజ నిర్వహించి, లైబ్రరీ నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ..."పుస్తకాలు మన జీవితాల్లో మార్గదర్శకాలు.విద్యార్థులు, నిరుద్యోగ యువత, రైతులు, మహిళలు వంటి ప్రతి వర్గానికి లైబ్రరీ ఉపయోగపడుతుంది. మంచి గ్రంథాలయం ఒక గ్రామం అభివృద్ధికి ప్రతీకగా నిలుస్తుంది. ప్రజల విజ్ఞానాన్ని పెంపొందించేందుకు ఇలాంటి లైబ్రరీలు అవసరం" అని పేర్కొన్నారు. గ్రామ పెద్దలు, యువత, విద్యార్థులు మరియు స్థానిక ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. లైబ్రరీ నిర్మాణానికి అవసరమైన నిధులను త్వరితగతిన మంజూరు చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ లైబ్రరీ పూర్తి అయితే, గ్రామంలోని విద్యార్థులకు, ఉపాధి అవకాశాల కోసం సిద్ధమవుతున్న యువతకు మరియు పాఠకాభిమానులకు మెరుగైన వసతి లభిస్తుందని అధికారులు తెలిపారు. ప్రజలందరి సహకారంతో ఈ లైబ్రరీని త్వరలో అందుబాటులోకి తెచ్చి, పుస్తక ప్రియులకు మరియు విద్యార్థులకు అత్యుత్తమ వనరులను అందించనున్నట్లు గ్రామస్థులు తెలిపారు.

# ఎస్సీ వర్గీకరణ అమల్లోకి వచ్చే వరకు గ్రూప్ ఫలితాలు నిలిపివేయాలి

- హామీకి తూట్లు పొడిచిన తెలంగాణ ప్రభుత్వం – ఎస్సీ వర్గీకరణ తర్వాతే ఉద్యోగ ఫలితాలు విడుదల చేయాలి
- పెంటనోళ్ళ నరసింహ మాదిగ ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు

**చట్టం, షాద్ నగర్ ప్రతినిధి:**ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించే వరకు గ్రూప్ ఉద్యోగాల ఫలితాలను విడుదల చేయకుండా నిలిపివేయాలని ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు పెంటనోళ్ల నరసింహ మాదిగ డిమాండ్ చేశారు.షాద్‌నగర్‌లోని దేవీ గ్రాండ్ మీటింగ్ హాల్‌లో ఎమ్మార్పీఎస్ ఫరూక్‌నగర్ మండల ఇంచార్జి జోగు నాగభూషణం మాదిగ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ జరిగేంతవరకు ఉద్యోగ నియామకాలు చేపట్టమని హామీ ఇచ్చినా, ఇప్పుడు గ్రూప్1, గ్రూప్2, గ్రూప్3, HWO, ఎక్స్టెన్షన్ ఆఫీసర్ వంటి పోస్టుల ఫలితాలను విడుదల చేయడం తీవ్ర అన్యాయమని విమర్శించారు."ఈ నిర్ణయం మాదిగలు, ఉపకులాలు మరియు ఎస్సీ వర్గీకరణ కోరుతున్న అన్ని కులాలకు తీవ్ర నష్టాన్ని కలిగిస్తుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చినట్టుగా ముందుగా ఎస్సీ వర్గీకరణ పూర్తి చేయాలి. ఆ తర్వాతే ఉద్యోగ నియామకాల ఫలితాలను విడుదల చేయాలి" అని నరసింహ మాదిగ స్పష్టం చేశారు.ఈ డిమాండ్‌ను నెరవేర్చే వరకు పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. రేపటి నుంచి ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో అన్ని జిల్లా, మండల కేంద్రాల్లో నిరసన ప్రదర్శనలు చేపడతామని ప్రకటించారు.ఈ కార్యక్రమంలో నాగభూషణ్ మాదిగ, బొబ్బిలి పాండు మాదిగ, ఎర్రోళ్ల సురేష్ మాదిగ, ఏంఎస్ఎఫ్ జిల్లా నాయకులు, చేరుకుపల్లి శ్రీనివాస మాదిగ, చిలుకమరి యాదయ్య, చెవిటోల్ల కృష్ణ మాదిగ, చెదురువల్లి లింగం మాదిగ, నర్సింహ మాదిగ, ప్రవీణ్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.




## పేద ప్రజలను బలహీన వర్గాలను రక్షించిన గ్రంథం రాజ్యాంగం

- కాంగ్రెస్ పార్టీ నాలుగో డివిజన్ అధ్యక్షులు భరత్ గౌడ్



**చట్టం రామగుండం :** పేద ప్రజలకు బలహీన వర్గాలకు బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన భారత రాజ్యాంగమే రక్షణ కవచమని కాంగ్రెస్ పార్టీ నాలుగవ డివిజన్ అధ్యక్షులు భరత్ గౌడ్ అన్నారు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఎన్ టి పి సి అంబేద్కర్ విగ్రహం వద్ద ఏర్పాటుచేసిన పూలే అంబేద్కర్ జ్ఞానమాల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు, అనంతరం మాట్లాడారు, ముస్లింలకు ఖురాన్, క్రిస్టియన్లకు బైబిల్, హిందువులకు భగవద్గీత ఏ విధంగా అయితే ఉంటుందో బడుగు బలహీన వర్గాలు అణగారిన వర్గాలకు బాబాసాహెబ్ రాసిన భారత రాజ్యాంగమే భగవద్గీత అన్నారు, బాబాసాహెబ్ అంబేద్కర్, మహాత్మ జ్యోతిరావు పూలే పేరిట జ్ఞానమాల కార్యక్రమ పేరిట గొప్ప కార్యక్రమాన్ని చేపడుతున్న ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంగం నాయకులను అభినందించారు, పూలే అంబేద్కర్ ఆశలను కొనసాగించాలన్నారు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం, ఎన్టిపిసి జ్యోతి నగర్ అధ్యక్షులు దొమ్మటి శేఖర్ అధ్యక్షతన జరిగిన, కార్యక్రమంలో ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం పెద్దపల్లి జిల్లా కో కన్వీనర్ పెగడపల్లి నారాయణ, సమత సైనికదల్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్, రెండవ డివిజన్ అధ్యక్షులు నాగభూషణం, 23వ డివిజన్ అధ్యక్షులు రాష్ట్ర పెల్లి రమేష్, రాచపల్లి సాయి, రేవల్లి లక్ష్మణ్, ఎర్రల కుమారస్వామి, తగులం రాజేందర్, శానాపూర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అందరి ఆదరాభిమానాలు చూరగొన్న కాసర్ల మధుసూధన్ రెడ్డి




**చట్టం, భూపాలపల్లి ప్రతినిధి :** చిట్యాల మండలం జడల పేట గ్రామానికి చెందిన దివంగత కాసర్ల మధుసూదన్ రెడ్డి ఇటీవల మరణించారు గ్రామస్తులు వారి మరణం పట్ల విచారణ వ్యక్తం చేశారు 1950వ సంవత్సరంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా సుద్దాల గ్రామం నుంచి వలస వచ్చిన వీరు జడల పేటలో స్థిరపడ్డారు దివంగత రామ్ రెడ్డి లక్ష్మి నరసమ్మ దంపతులకు ఐదుగురు కుమారులు ముగ్గురు కుమార్తెలు పెద్ద కుమారుల్లు జగన్మోహన్ రెడ్డి మధుసూదన్ రెడ్డి ప్రభాకర్ రెడ్డి సుధాకర్ రెడ్డి దయాకర్ రెడ్డి కుమార్తెలు సుజాత సునంద సురేఖ ఉపాధ్యాయ వృత్తిని స్వీకరించి వివిధ పాఠశాలల్లో పనిచేసి వీరు పేరు ప్రఖ్యాతలు గడించారు వీరు భూపాలపల్లి మండలం గొర్లవీడు వేశాల పెల్లి కొత్తపెల్లి లో అనేక సంవత్సరాలు చేసి జడల్ పేట పాఠశాలలో అనేక ఏళ్లు పనిచేశారు వీరి శిష్యరికంలో ఎంతోమంది ఎదిగి దేశ విదేశాల్లో రాణిస్తున్నారు గ్రామ అభివృద్ధికి తమ వంతు సహకారం అందించారు వీరికి సతీమణి బీనాదేవి కూడా అనేక సంవత్సరాలు జడలపేట గ్రామంలో ఉపాధ్యాయరాలు గా పనిచేసింది వీరికీ స్వగ్రామం అంటే ఎంతో ఇష్టము గ్రామంలో ఎవరికి ఆపద వచ్చినా వీరు ముందుండేవారు గత కొంత కాలం నుండి హనుమకొండలో స్థిరపడ్డారు చిన్ననాటి కాలంలో ఎంతగానో విద్యాబోధన చేసేవారని వారు పాఠం చెబుతుంటే చక్కగా అర్థమైందని నైతిక విలువలకు క్రమశిక్షణకు మారుపేరుగా నిలిచారని గ్రామస్తులు కన్నీటి పర్యంతమయ్యారు వీరికి ఇద్దరూ కుమార్తెలు గౌతమి దీపిక కుమారుడు రాం రెడ్డీ వీరు ఆమెరికా లొ స్థిర పడ్డారు మాధుసూదన్ రెడ్డి మరణ వార్త వినగానే గ్రామము లో విశాద ఛాయాలు నెల కొన్నాయి వారీ పూర్వ విద్యార్థులు ఎక్కీ ఎక్కి ఏడ్చాసారు అయ్యో సారూ మానుండి వెళ్ళి పోయావా అంటూ సంతాపమూ ప్రకటించారు తమ ఉన్నతికి సార్ కృశి ఎనలేనిదీ అనీ వాపోయారు వీరికీ అన్న జగన మొహన రెడ్డి వదిన కమలమ్మ తమ్ముళ్లు ప్రభాకర్ రెడ్డి సుధాకర్ రెడ్డి దయాకర్ రెడ్డి మరదలు రంగమ్మ స్వర్ణలత లక్ష్మి చెల్లెలు సుజాత సునంద సురేఖ కోడలు సరళి కూతుళ్లుఅల్లుళ్ళు గౌతమి ప్రేమ్ సాగర్ రెడ్డి దీపిక అప్పిరెడ్డిలు ఉన్నారు జడలపేట గ్రామస్తులు ఎంత ఎత్తుకు ఎదిగిన మధుసూదన్ రెడ్డి సేవలు తప్పక తలుచుకుంటారని గ్రామస్తులు అన్నారు.
కామిడి సతీష్ రెడ్డి జడల్ పేట చిట్యాల మండలము భూపాల్ పల్లి జిల్లా
దివంగత కాసర్ల మధుసూదన్ రెడ్డి దశ దిన కర్మ సందర్భంగా

## గుడి నిర్మాణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కుంజ కుసుమాంజలి



**చట్టం గంగారాం:** ములుగు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు కుంజ కుసుమాంజలి సూర్య ముఖ్యఅతిథిగా విచ్చేసి గాదె రాజు గుడి నిర్మాణ కార్యక్రమాన్ని కొబ్బరికాయ కొట్టి ప్రారంభం చేశారు ఈ సందర్భంగా కుంజ కుసుమాంజలి సూర్య మాట్లాడుతూ ఆదివాసీ మూలాలైన మన ఇంటి ఇలవేల్పు మన ఆచార వ్యవహారాలను అందరూ కలిసికట్టుగా నిర్వహించుకోవాలని అలాగే మన గొట్టు గోత్రాలు మన భవిష్యత్ తరాలకు చెప్పాలని మన పూర్వీకుల ఆచార వ్యవహారాలు సక్రమంగా నిర్వహించాలని ఈ సందర్భంగా అన్నారు. త్వరలోనే మెయిన్ రోడ్ నుంచి గుడి వరకు సిసి రోడ్డు మంజూరు ఇప్పిస్తామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు..అనంతరం. మడగూడ గ్రామపంచాయతీలోని అల్లూరి సీతారామరాజు యూత్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంటును ప్రారంభించారు ముందుగా క్రికెట్ ప్లేయర్లకు డ్రెస్సులు పంపిణీ చేసి టాస్ వేసి ప్రారంభం చేశారు క్రికెట్ ప్లేయర్లందర్నీ పలకరిస్తూ ఆల్ ద బెస్ట్ శుభాకాంక్షలు అని తెలియజేశారు మాజీ జెడ్పీటిసి ఈసం రమ బౌలింగ్లో పోరు కొట్టి క్రీడాకారులను ఉత్తేజపరిచారు..ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాడి వెంకటేశ్వర్లు, మండల మాజీ ఎంపీపీ సువర్ణపాక సరోజన జగ్గారావు, మాజి జెడ్పీటిసి ఈసం రమా సురేష్. మండల పార్టీ యువజన అధ్యక్షులు మంకిడి విజయ్ కుమార్. కొత్తగూడ మాజీ సర్పంచ్ మల్లెల రణధీర్, కొత్తగూడ సోషల్ మీడియా మండల కోఆర్డినేటర్ సిరిగిరి సురేష్. కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు..

## చిల్డ్రన్ ఆఫ్ డెక్కన్ ఫౌండేషన్ కార్యాలయంలో.. ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

- ముఖ్యఅతిథిగా హాజరైన పెద్ద అంబర్పేట్ 4వ వార్డు తాజా మాజీ కౌన్సిలర్ వద్దేపల్లి విద్యావిజేందర్ రెడ్డి
- 150 మంది పేదలకు నిత్యవసరాలు పంపిణీ చేసిన ఫౌండేషన్ చైర్మన్ మల్కన్న



**చట్టం, అబ్దుల్లాపూర్మెట్:** పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ పరిధి లక్ష్మారెడ్డి పాలెంలోని చిల్డ్రన్ ఆఫ్ డెక్కన్ ఫౌండేషన్ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెద్ద అంబర్పేట్ 4వ వార్డు తాజా మాజీ కౌన్సిలర్ వద్దేపల్లి విద్యావిజేందర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వద్దేపల్లి విద్యా విజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. నిరుపేద ప్రజలకు సహాయం చేయడానికి స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాల్సిన అవసరం ఉందని అన్నారు. పేద ప్రజల దుస్థితిని చూసి సహాయం చేయడానికి స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావడం నిజంగా హర్షణీయమన్నారు. మరిన్ని స్వచ్ఛంద సంస్థలు సహాయం చేయడానికి ముందుకు రావాలని వారు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు చిల్డ్రన్ ఆఫ్ డెక్కన్ ఫౌండేషన్ చైర్మన్ మల్కన్న చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని కొనియాడారు. వారు మున్ముందు మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా 150 మంది పేద వృద్ధులు, వికలాంగులకు వద్దేపల్లి విద్యావిజేందర్ రెడ్డి, మల్కన్న నెలకు సరిపడా నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. అనంతరం చిల్డ్రన్ ఆఫ్ డెక్కన్ ఫౌండేషన్ చైర్మన్ మల్కన్న మాట్లాడుతూ... నిరుపేదలకు తోచిన రీతిన సాయమందించడంలోనే ఆత్మ సంతృప్తి కలుగుతుందని, ఎంత సంపాదించామన్న దానికంటే ఎందరికి సాయం చేశామన్నదే ముఖ్యమన్నారు. ఇప్పటికే తమ ఫౌండేషన్ ద్వారా వృద్ధులకు, వికలాంగులకు ప్రతీ నెలా నిత్యావసరాలు పంపిణీ చేయడంతో పాటు, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు పెన్నులు, పుస్తకాలు, స్టడీ మెటీరియల్ పంపిణీ, అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని మల్కన్న తెలిపారు. ప్రస్తుతం పెద్ద అంబర్పేట్ పరిసర ప్రాంతాలలో నిర్వహిస్తున్న తమ ఫౌండేషన్ సేవా కార్యక్రమాలు, మున్ముందు మరిన్ని ప్రాంతాలకు విస్తరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో స్లాప్ రాష్ట్ర అధ్యక్షులు రమేశ్, చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ దేవేంద్ర చారి, పోషకాహార నిపుణురాలు మాధవి, ప్రాజెక్ట్ కోఆర్డినేటర్లు పూజ, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## జైలుకు పోయిన జల్సాలు మానలేదు...

- బ్యాటరీల దొంగతనాలతో అడ్డంగా దొరికిన మాజీ నేరస్తులు



**చట్టం రామగుండం కమిషనరేట్:** దొంగ తనాలని వృత్తిగా ఎంచుకొని అనేకమార్లు జైలుకు పోయిన జల్సాల మోజు తీరక తిరిగి దొంగ తనలకు పాల్పడి అడ్డంగా దొరికిన బ్యాటరీల దొంగలు. సుల్తానాబాద్ మండల కేంద్రంలోని శాస్త్రి నగర్ లో ఈ నెల 3న లారీ లకు సంబంధించిన 22 బ్యాటరీలను దొంగతనం చేసిన దొంగలను సుల్తానాబాద్ పోలీసులు శాఖ చక్యంగా పట్టుకున్నట్లు ఎస్ఐ ఒక ప్రకటన లో తెలిపారు. ఎస్సై శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ....మంచిర్యాల జిల్లా సి సి నస్పూర్ గాంధీనగర్ కు చెందిన మోటం శ్రీను ఖాళీ బీరు సీసాలు ఏరుకొని విక్రయిస్తూ జీవించేవాడు. బీరు సీసాలు విక్రయించగా వచ్చిన డబ్బులు తన అవసరాలకు జల్సా లకు సరిపోకపోవడంతో దొంగతనాలు చేసి సులభంగా డబ్బు సంపాదించాలనే దురుద్దేశంతో 2019 సంవత్సరంలో వెల్గటూర్ మండలంలోని రాజారాం పల్లి గ్రామంలో ఓ మొబైల్ షాప్ లో షెటర్ తాళాలు పగలగొట్టి చోరీకి పాల్పడగా వెల్గటూర్ పోలీసులు శ్రీను ను అరెస్టు చేసి జైలుకు పంపగా తిరిగి బెయిల్ పై వచ్చి మళ్లీ బీరు సీసాలు వ్యాపారం చేస్తూ 2021 సంవత్సరంలో ఇందారం శివారులో జైపూర్ మండలంలో ఓ హార్డ్వేర్ షాపులో సుమారు ఐదు టన్నుల ఇనుము, సీసీటీవీ మానిటర్ డివిఆర్ ను దొంగలించగా జైపూర్ పోలీసులు కేసు నమోదు చేసి జైలుకు తరలించారని తెలిపారు. తిరిగి జైలు నుండి వచ్చిన మోటం శీను తన సమీప బంధువు అయినా తూర్పాటి మహేష్( 29) సంవత్సరాలు గణేష్‌నగర్, అరుణ్ అక్క నగర్ శ్రీరాంపూర్ మంచిర్యాల జిల్లా మేస్త్రి పని చేస్తూ జీవించేవాడని మోటం శ్రీనుతో కలిసి ఈనెల 03 న శీను మారుతి జెన్ కారులో కరీంనగర్ కు వెళ్లి తమ పనులు ముగించుకొని తిరిగి రాత్రి 11:30 గంటల సమయంలో మంచిర్యాలకు వెళుతుండగా మార్గమధ్యలో శాస్త్రి నగర్ హనుమాన్ టెంపుల్ వద్ద లారీలు నిలిపి ఉండడం చూసి దాదాపు రాత్రి 11:30 గంటల సమయంలో 22 లారీల బ్యాటరీలను చోరీకి పాల్పడి తమ కారులో నస్పూర్ కు తరలించి భద్రపరచారని తిరిగి నేడు వాటిని విక్రయించేందుకు కరీంనగర్ తరలిస్తుండగా సుల్తానాబాద్ చెరువు కట్ట సమీపాన పోలీసులు వాహనాల తనిఖీ నిర్వహించగా అనుమానస్పదంగా కనిపించడంతో తనిఖీచేగా లారీలకు సంబంధించిన 22 బ్యాటరీలు కారులో కనిపించడంతో నిందితులను అదుపులోకి తీసుకొని విచారించగా చోరీకి పాల్పడినట్లు అంగీకరించారని ఎస్సై శ్రావణ్ కుమార్ తెలిపారు. లారీ యజమానులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని నిందితులను రిమాండ్ కు తరలించినట్లు ఎస్సై తెలిపారు.

## రాజబాబు దశదినకర్మలో రామగుండం ఎమ్మెల్యే



**చట్టం రామగుండం :** ప్రముఖ సినీ నటి, మాజీ ఎంపీ జయప్రద సోదరుడు రాజా బాబు ఫిబ్రవరి 27, 2025న హైదరాబాద్‌లోని తన నివాసంలో మధ్యాహ్నం అనారోగ్యంతో తుది శ్వాస విడిచారు.
రాజా బాబు మరణ వార్త తెలుసుకున్న రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్, ఆయన సతీమణి మనాలి ఠాకూర్ దంపతులు రాజా బాబు దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొన్నారు. వారు రాజా బాబు చిత్రపటానికి పూలమాల వేసి, ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. అనంతరం రాజా బాబు మరణం తో విషాదంలో ఉన్న వారి , కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ధైర్యం చెప్పారు.

## దేశ రక్షణకు సమతా సైనికులు కంకణ బద్ధులు కావాలి

- ఎస్.ఎస్.డి అధ్యక్షుడు కాయితి శంకర్.



**చట్టం, కోరుట్ల :** దేశ రక్షణకు సమతా సైనికులు సిద్ధంగా ఉండాలని సమతా సైనిక్ ధళ్ జిల్లా జగిత్యాల అధ్యక్షుడు కాయితి శంకర్ అన్నారు. కోరుట్ల పట్టణంలోని రారాజు ఫంక్షన్ హాలు లో రెండు రోజులు జరిగే సమతా సైనిక దళ్ శిక్షణ తరగతుల ముగింపు ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి మహనీయుల చిత్రపటాలకు పూల మాలలు వేసి నివాళులు అర్పించి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశాన్ని కులాల వారిగా మతాలు వారిగా విడదీసి విచ్చిన్నం చేయడానికి కొన్ని సంఘ విద్రోహ చూస్తున్నాయని వారి పన్నాగాలు తిప్పికొట్టాలని సైనికులకు పిలుపునిచ్చారు సమాజంలో యువకులు చెడు వ్యసనాలకు అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని అలా కాకుండా యువకులకు శారీరక మానసిక సైద్ధాంతిక దేహదారుఢ్య శిక్షణను ఇచ్చి దేశ భక్తులను తయారు చేయడానికి సమతా సైనిక్ ధళ్ శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నామని తెలిపారు. రాజ్యాంగ రక్షణకు మహనీయుల ఆశయాల సాధనకు ఈ శిక్షణ తరగతులు దోహదపడుతాయని ఈ శిక్షణను యువకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.శిక్షణ తర్వాత సమాజహితం కొరకు ప్రతి సైనికుడు పాటుపడాలని పిలుపునిచ్చారు కార్యక్రమంలో బుద్దిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా,ఎస్ ఎస్ డి, రాష్ట్ర నాయకులు ప్రభాకర్ గడపాలె, సంజయ్ భోధీ, నారాయణ వాగ్మారే, కైలాస జ్యోతి , సంతోష్ పూలే నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు దొనకంటి లింగన్న మాల, జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి మెట్టు దాస్, మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు మ్యాదరి శ్రీహరి నాయకులు సల్మాన్ కమిటీ సభ్యులు శోభన్, శంకర్,దేవయ్య,నరేష్, గంగారెడ్డి, సైనికులు తదితరులు పాల్గొన్నారు.

## విద్య వైద్య రంగానికి కాంగ్రెస్ పెద్ద పేట




**చట్టం న్యూస్ మెదక్ ప్రతినిధి :**కాంగ్రెస్ పార్టీ విద్య వైద్య రంగాలకు పెద్దపీట వేస్తుందని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు అన్నారు. మెదక్ జిల్లా రామాయంపేట పట్టణంలోని మెహర్ సాయి ఫంక్షన్ హాల్ లో అశోక్ సింగాల్ శిశు మందిర్ మూడవ వార్షికోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలో విద్య వైద్య రంగాలను నిర్వీర్యం చేశారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 14 నెలల్లో మెదక్ నియోజకవర్గం లో ఎంతో అభివృద్ధి చేశామని తెలిపారు. మహిళా డిగ్రీ కళాశాల తో పాటు, ఇంటిగ్రేటెడ్ స్కూలు మంజూరు కావడంతో పాటు, హాస్టల్ లను కూడా అభివృద్ధి చేశామని తెలిపారు. విద్యను అభివృద్ధి చేయడమే తమ లక్ష్మన్నారు. ప్రభుత్వ బడులు, హాస్టల్లో మౌలిక వసతులు గతంలో ఎన్నడు లేని విధంగా కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో చౌదరి సుప్రభాత్ రావు , రమేష్‌రెడ్డి, ధెమే యాదగిరి , శివ ప్రసాద్ రావు ,మామిడి సిద్ధ రాములు , కంభంపాటి విప్లవ కుమార్, అల్లాడి వెంకటి, ఎనిశెట్టి అశోక్ గుప్తా, పోచమ్మల అశ్విని శ్రీనివాస్, శిశు మందిర్ ప్రధాన ఆచార్యులు కవిత, శిశు మందిర్ అధ్యక్ష కార్యదర్శులు పడకంటి సంగమేశ్వర్, పందరినాథ్, పాఠశాల ఆచార్యుల బృందం విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కిష్టాపూర్ దర్గా దగ్గర నెలపాత్య


- వందల సంఖ్యలో భక్తులు హాజరు



**చట్టం, మెదక్ ప్రతినిధి :** మెదక్ జిల్లా తూప్రాన్ డివిజన్ పరిధి లోని కేంద్ర పరిధి లోని కిష్టాపూర్ గ్రామ శివారులో దర్గా దగ్గర నెలపాత్య లక్ష్మప్ప ( రైమతుల్లా అలీషా చిష్తి కిష్టాపూర్ పీఠాధిపతి ) ఆధ్వర్యంలో ప్రతి నెల దశమి రోజున భక్తి శ్రద్ధలతో వందల సంఖ్యలో పాల్గొని వివిధ పక్క గ్రామాల నుంచి జిల్లాల నుండి కుల మత వర్గ బేధాలు లేకుండా భక్తులు రావడం జరిగిందని తెలిపారు అదేవిధంగా వచ్చిన భక్తులకు భోజనాలు ఏర్పాట్లు ప్రతినెల ఏర్పాటు చేస్తామని చెప్పారు అనంతరం ఈ సందర్భంగా ప్రతినెల లక్ష్మప్ప, మాట్లాడుతూ ప్రేమ సంతోషం ఒకరికొకరు హృదయంలో ఎలాంటి కల్మషం లేకుండా బ్రతకాలని ఓదార్పుతో సహనంతో ఉండాలని మన ఆత్మలో దేవుడు ఉన్నాడని అని తెలుసుకోవాలని ప్రతి ఒక్కరితో ఆత్మీయంగా బ్రతకాలని ఒకరికొకరు ప్రేమపూర్వంగా జీవించాలని భక్తులకు సూచించారు అనంతరం ఇతర గ్రామాల నుండి భక్తులు చాలా రావడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో భజన భక్త మండలి సభ్యులు మరియు భారీ ఎత్తున భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే జీఎస్సార్

- పేదింటి ఆడపిల్లలకు కళ్యాణ లక్ష్మి పథకం గొప్ప వరం.



**చట్టం భూపాలపల్లి ప్రతినిధి** జయశంకర్ భూపాలపల్లి జిల్లా, భూపాలపల్లినియోజకవర్గం,రేగొండ గోరి,కొత్తపల్లి మండలాల్లోని పలు గ్రామాలల్లో ఆదివారం రోజున, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు రూ.20.20 కోట్లతో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.రేగొండ మండలం రామన్నగూడెం తండాలో రామన్నగూడెం నుండి బుద్ధారం వరకు బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం తిరుమలగిరిలో తిరుమలగిరి నుండి జగ్గయ్యపేట వరకు బీటీ రోడ్డు, రేగొండ లో సైడ్ డ్రైనేజీ, దమ్మన్నపేటలో కొత్తగా నిర్మాణం చేసిన జీపీ బిల్డింగ్ ను ప్రారంభించారు. అనంతరం అదే గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. కనిపర్తి, నాగుర్లపల్లి, రేపాక, పొనగండ్ల, గూడెపల్లి, భాగిర్థిపేట, కొత్తపల్లిగోరి లో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. రేపాకలో రేపాక నుండి జోగయ్యపల్లి వరకు బీటీ రోడ్డు, పోచంపల్లిలో పోచంపల్లి నుండి దుంపిళ్లపల్లి వరకు బీటీ రోడ్డు, మడతపల్లిలో మడతపల్లి నుండి పొనగండ్ల వరకు బీటీ రోడ్డు, భాగిర్తిపేట పేటలో భాగిర్తిపేట నుండి రేగొండ వరకు నూతన బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. సుల్తాన్ పూర్ గ్రామంలో రేణుకా ఎల్లమ్మ తల్లి దేవాలయానికి ప్రహరీ గోడ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఆయా గ్రామాలల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అన్ని గ్రామాల అభివృద్దే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం పని చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఇందిరమ్మ రాజ్యం, ప్రజా ప్రభుత్వం వచ్చిన వెనువెంటనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని కల్పించిందని తెలిపారు. ఉచిత ప్రయాణమే కాకుండా ఆ బస్సులకు ఓనర్లుగా మహిళలను చేయడం ప్రజా ప్రభుత్వం చేపట్టిన విజయమని అన్నారు. ప్రతీ మహిళ ఆర్థికంగా ఎదగాలని, ప్రతి కుటుంబం అభివృద్ధి చెందాలని, అన్ని రంగాల్లో వారిని ముందంజలో ఉంచాలనే లక్ష్యంతో పనిచేస్తున్నట్లు తెలిపారు. ఉచిత ప్రయాణం నుంచి బస్సు ఓనర్లుగా మహిళలను మార్చిన ఏకైక ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని అన్నారు. అదేవిధంగా, మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 30 మంది కల్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ లబ్ధిదారులకు రూ.30,03,480 విలువైన చెక్కులను అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పేదింటి ఆడపిల్లలకు కళ్యాణ లక్ష్మి పథకం గొప్ప వరం అని ఎమ్మెల్యే అన్నారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు పేదింటి ఆడపిల్లలకు ఆర్థికంగా ఆదుకుంటున్నదని అన్నారు. నియోజకవర్గంలోని సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## చలో హైదరాబాద్ కు బయలుదేరిన పద్మశాలి సేవా సంఘం ప్రతినిధులు



**చట్టం రామగుండం :** ఆదివారం హైదరాబాద్ లో జరగనున్న 17వ అఖిలభారత పద్మశాలి మహాసభ మరియు 8వ తెలంగాణ పద్మశాలి మహాసభలను విజయవంతం కోసం పద్మశాలి కుల బాందవులు ఐక్యతగా ప్రయాణమయ్యారు. ఇందులో భాగంగా రామగుండం కార్పొరేషన్ పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు బండారి రాజమల్లు ప్రధాన కార్యదర్శి బూర్ల దామోదర్, అధ్యక్షతన పద్మశాలి సేవా సంఘం, అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ (పోపా), మహిళా సంఘం, యువజన సంఘం ప్రతినిధులు, సభ్యులు బయలుదేరారు. అలాగే ఆదివారం హైదరాబాదులోని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో జరిగిన అఖిల భారత పద్మశాలి మహాసభకు హాజరయ్యారు. ఈ సందర్భంగా పద్మశాలి ఐక్యత, అభివృద్ధి లక్ష్యసాధనలో హైదరాబాదులో ఈ మహాసభలు జరిగాయన్నారు. మహాసభలకు వచ్చిన వారందరికీ ప్రత్యేక ధన్యవాదాలు చెప్పారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సేవా సంఘం గౌరవ అధ్యక్షులు సిరిమల్ల జయరాములు, ముఖ్య సలహాదారులు సిరిపురం నర్సయ్య, పో.పా అధ్యక్షులు వడ్డేపల్లి దినేష్, కోశాధికారి అనుమల లక్ష్మీనారాయణ, అన్నల్ దాస్ శ్రీనివాస్, యువజన సంఘం ప్రధాన కార్యదర్శి బొద్దుల వేణు, కోశాధికారి తాటికొండ రవీందర్, కన్నం ప్రభాకర్, తాటిపాముల రాజేష్, పొరండ్ల కొమురయ్య, గౌలి నాగేశ్వర రావు, సత్యనారాయణ, గాలి రాజేశం, వేముల శ్రీనివాస్, వెంకటేష్, చంద్రయ్య, శంకర్, కనకయ్య,రాజేష్, వెంగల నర్సయ్య, చింతల రాజేందర్, డాక్టర్ లక్ష్మణ్, రాజమౌళి, సుదర్శన్, రమేష్, గుండెటి సంతోష్, మహిళా సంఘం నాయకురాల్లు పోరాండ్ల వసంత, అడేపు జ్యోతి, పద్మశాలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


## ఘనంగా లయోలా మోడల్ హైస్కూల్ 35వవార్షికోత్సవం



**చట్టం, అబ్దుల్లాపూర్మెట్ :** లయోలా మోడల్ హైస్కూల్ 35వ వార్షికోత్సవ వేడుకలు ఆదివారం సాయంత్రం కుంట్లూరులో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్, రంగారెడ్డి జిల్లా అర్బన్ అధ్యక్షులు సామ రంగారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా లయోలా హైస్కూల్ చైర్మన్ కొత్త అభినందన్ గౌడ్ మాట్లాడుతూ... గత 35 సంవత్సరాలుగా లయోలా విద్యాసంస్థను విజయవంతంగా నిర్వహిస్తున్నామని, తమ పాఠశాల యందు చదువుకున్న ఎంతో మంది విద్యార్థులు స్థానాలలో ఉన్నారని తెలిపారు. మా విద్యాసంస్థను ఇంతగా ఆరాధిస్తున్నటువంటి ఈ ప్రాంత ప్రజలకు స్థానికంగా ఉన్నటువంటి ప్రజా ప్రతినిధులకు, విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు, . ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ప్రతిభ కనబరచిన పలువురు విద్యార్థులకు మొమెంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ కొత్త రవీందర్ గౌడ్,ప్రిన్సిపల్ బద్దం శైలజ, పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీ అధ్యక్షులు కొత్తపల్లి జైపాల్ రెడ్డి, మున్సిపాలిటీ ఒకటో వార్డు మాజీ కౌన్సిలర్ గ్యారల శ్రీనివాస్ గౌడ్, బి.యన్.రెడ్డి, నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి, హయత్ నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డితో పాటు హయత్ నగర్ ఇన్స్పెక్టర్ నాగరాజుగౌడ్, చైతన్య, పార్టీ నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, సురేష్ కుమార్ మరియు ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కందుల రాజన్న పటేల్ చారిటబుల్ ట్రస్ట్ ఆర్థిక సహాయం

- కృతజ్ఞతలు తెలిపినగూడూరు శ్యాంసుందర్ కుటుంబ సభ్యులు



**చట్టం రామగుండం :** గూడూరు శ్యాంసుందర్ భార్యగారైన గూడూరి సుశీల దేవి ఇటీవల అనారోగ్యంతో మరణించారు. ఈ విషాద ఘటన తరువాత, వారి కుటుంబం ఆర్థిక ఇబ్బందులు తెలుసుకున్న రామగుండం బీజేపీ ఇంచార్జ్ కందుల సంధ్యారాణి, ఈ సమస్య పరిష్కారంలో తన సహకారం ఉండాలని ఆలోచించి *కందుల రాజన్న పటేల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కందుల సాగర్ కి తెలియజేశారు.


కందుల సాగర్ వెంటనే స్పందించి, తనవంతు సహాయం అందించాలని నిర్ణయించారు. ఆపదలో ఉన్న కుటుంబానికి సహాయం చేయడానికి, కందుల సాగర్ 5000 రూపాయల చెక్‌ను అందించారు. ఈ చర్యతో ఆయన తన అనుబంధిత సామాజిక బాధ్యతను మరింత పటిష్టం చేసారు.

కందుల సంధ్యారాణి మాట్లాడుతూ, "కందుల సాగర్ తన వ్యక్తిగత షెడ్యూల్‌ను మార్చుకొని కరీంనగర్ నుండి వచ్చినారు. ఆయన సహాయం నిజంగా అర్థవంతంగా ఉండింది. ఆయన అందించిన ఈ సాయం ఆ కుటుంబానికి గొప్ప ఉపకారంగా నిలుస్తుంది అని కోరుకుంటున్నామని తెలిపారు.

ఈ విధంగా, కందుల సాగర్ తన ఉదారతతో మరియు తక్షణ స్పందనతో ప్రజల హృదయాలలో మరింత స్థానం సంపాదించుకున్నారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ మండల్ "అధ్యక్షులు కోడూరి రమేష్, గుండబోయిన భూమయ్య ట్రస్ట్ సభ్యులు, బండారి అమర్, అవునూరి సురేష్, ఎర్రోజు సాయి కృష్ణ, శనిగరపు సతీష్, ప్రేముల పవన్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి, ప్రభుత్వ విప్ ను కలసిన ఎస్పీ



**చట్టం రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** ఇటీవలే బదిలీపై రాజన్న సిరిసిల్ల జిల్లా కు వచ్చిన నూతన జిల్లా ఎస్పి గిటి మహేష్ బాబాసాహెబ్ ఐపీఎస్ ఆదివారం వేములవాడ శ్రీ రాజరాజేశ్వర దేవస్థానంలో బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను, ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ ను మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.

## గంగారాం మండల కేంద్రంలో విశ్వహిందూ పరిషత్ మరియు భజరంగ్ దళ్ కమిటీ ఏర్పాటు



**చట్టం గంగారాం:**గంగారాం మండల కేంద్రంలో ఉన్న కోమట్లగూడెం గ్రామంలో విశ్వ హిందూ పరిషత్ జిల్లా అధ్యక్షుడు పోరిక.కృష్ణ మోహన్, ప్రధాన కార్యదర్శి మెరుగు నరేష్ మరియు ఇతర కార్యవర్గ సభ్యులు కోదండ రామాలయం సందర్శించి వారి ఆధ్వర్యంలో గంగారాం మండలానికి చెందిన విశ్వహిందూ పరిషత్ కమిటీ ఏర్పాటు చేయటం జరిగింది .విశ్వ హిందూ పరిషత్ మండల తాత్కాలిక కమిటీ లో అధ్యక్షుడి గా దిలీప్ చంద్ర జాడి, కార్యదర్శి దుర్గం.కిషోర్ కుమార్ , ఉపాధ్యక్షుడు గొగ్గల సాయి కుమార్ , మహిళా విభాగ ఉపాధ్యక్షులు జనాగం. మమత , మండల ఉపాధ్యక్షుడుగా చెన్నూరి. శ్రీనివాస్, కోశాధికారిగా బాణాల రాజేష్, సహాయ కార్యదర్శిగా దుర్గం. ప్రభాకర్, దుర్గం మనోజ్ కుమార్ మరియు జాడి. రజిన్ మరియు పురోహిత వర్గం శివ తివారీ గారిని కలిసి ఇతర కార్యవర్గ సభ్యులను ఎన్నుకోవటం జరిగింది భజరంగ్ దళ్ కమిటీ అధ్యక్షుడు గా జనగాం.సాగర్ , ఉపాధ్యక్షుడు జనగాం. రాజ్ కోటి, జనాగం. ప్రవీణ్ ,దుర్గం, సురేష్, బొల్లి ప్రభాకర్, బొల్లెపల్లి మోహనరావు, కొండూరు సంతోష్ బెజ్జరి. ప్రమోద్, దుర్గం. గణేష్ ల ను సంయుక్తంగా ను సైపా రామ్ చందర్ ఆధ్వర్యం లో నియమించిండం జరిగింది. ఇ కార్యక్రమంలో గంగారాం బిజెపి అధ్యక్షుడు సువర్ణపాక. నరేందర్ గ్రామ పెద్దలు దుర్గం రాములు తదితరులు పాల్గొన్నారు.

# అన్నీ రంగాలలో మహిళలు రాణించాలి

- ప్రవాసీ రెడ్డి పేరెంట్స్ మహిళా విభాగం ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు



**చట్టం, భూపాలపల్లి ప్రతినిధి :**ప్రతి సంవత్సరం మార్చి 8వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవంగా జరుపుకుంటారని మహిళలు దేనిలోనూ తక్కువ కాదంటూ.. లింగ సమానత్వాన్ని తెలియజేస్తూ ప్రపంచ వ్యాప్తంగా ఉన్న మహిళలు వేడుకలను జరుపుకుంటారు.అని ముఖ్య అతిథి నర్సంపేట రెవెన్యూ డివిజన్ అధికారి పోలం ఉమా రాణి అన్నారు రెవిన్యూ కాలనీ ఐశ్వర్య గార్డెన్స్ లో మహిళ దిన వేడుకలు ఘనంగా జరిగాయి మదర్స్ కమిటీ అధ్యక్షురాలు యాట సుధా రాణి అధ్యక్షత వహించగా ఉమా రాణి మాట్లాడుతూ మానవజాతి మనుగడకు ప్రాణం పోసే మహిళ.. ఆకాశంలో సగం, అవకాశాల్లో సగం.. అన్నింటా సగం అంటూ సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక, రాజకీయ విజయాలు సాధించాయని అన్నారు ఇల్లు చూసి ఇల్లాలని చూడమన్నారు. స్త్రీ కుటుంబానికి కళ్ళు, ఇంటికి దీపం ఇల్లాలు.. ఒకప్పుడు నాలుగు గోడలకే పరిమితమైన మహిళలు నేడు అన్వేషించని రంగం లేదు. అని అన్నారు మహిళలు అన్ని రంగాలలో పురుషులతో సమానంగా నిలుస్తున్నారని తాను ఎంచుకున్న రంగంలో తమదైన ముద్ర వేస్తూ సక్సెస్ అందుకుంటున్నారని తాము ఎవరికీ తీసిపోనని నిరూపించుకుంటున్నారని అన్నారు. వివిధ రంగాలలోని మహిళలు సాధించిన విజయాలను గుర్తించడానికి, లింగ సమానత్వాన్ని ప్రోత్సహించడానికి ప్రతి సంవత్సరం మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరుపుకుంటారు అని అన్నారు మరో అతిథి నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ కే ప్రసన్న రాణి రెడ్డి మాట్లాడుతూ ప్రవాసీ రెడ్డి పేరెంట్స్ సభ్యులు చేస్తున్న కృషి ఎనలేనిది అని అన్నారు ఆటలు పాటలు ఆడుతూ ప్రపంచానికి తమ శక్తి ని చాటుతూ వున్నారని అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం 20వ శతాబ్దం ప్రారంభంలో ప్రారంభమైందని అన్నారు.

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని మార్చి 8న అధికారికంగా ప్రకటించారని ఈ ప్రత్యేక మహిళా దినోత్సవాన్ని అప్పటి నుంచి మార్చి 8వ తేదీన జరుపుకోవడం మొదలు పెట్టారు. 2025 అంతర్జాతీయ మహిళా దినోత్సవం థీమ్ , ప్రాముఖ్యత అని అన్నారు ప్రతి సంవత్సరం మహిళా దినోత్సవాన్ని ఒక థీమ్‌తో జరుపుకుంటారు. ఈ సంవత్సరం ఇతి వృత్తం క్రియాశీలత. ఈ సంవత్సరం థీమ్ మహిళలు, బాలికల హక్కులు, సమానత్వం, సాధికారతపై ఆధారపడి ఉంటుందని అంతే కాదు ఇది మహిళల జీవితాలను మెరుగుపరచడానికి, వేగవంతమైన పురోగతికి పిలుపునిస్తుంది. ఇది మహిళలకు సాధికారత కల్పించడానికి, సమాన అవకాశాలను అందించడానికి.. వివక్షను తొలగించడానికి చర్యలు తీసుకోవడానికి ప్రజలను, ప్రభుత్వాలను, సంస్థలను ప్రేరేపిస్తుందని అలాగే మహిళల హక్కులు, సమానత్వం గురించి అవగాహన పెంచడం దీని లక్ష్యం.. అని కనుక ఈ రోజు ప్రపంచంలోని మహిళలకు అత్యంత ముఖ్యమైనదని అందువల్ల మహిళా దినోత్సవం రోజున ప్రభుత్వంతో సహా వివిధ సంస్థలు అవగాహన కార్యక్రమాలు, ప్రచారాలు, ఇతర కార్యక్రమాలను నిర్వహిస్తాయని అన్నారు. ఈ సమావేశములో మహిళా ప్రతినిథులు దండ సుమన దేవేంద్ర వినీత రెడ్డీ గంట విజయ లక్ష్మి ప్రమీల లక్కీ రెడ్డి రజిత సుమారు ఎనభయి మంది మహిళలు పాల్గొన్నారు అతిథులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మహిళా ప్రతినిధులతో పాటు అధ్యక్షులు నూకల అంజీవర్ధన్ రెడ్డి, గౌరవ అధ్యక్షులు వెంకట రంగ రెడ్డి, కోశాధికారి సత్య నారాయణ రెడ్డి, మర్రి యాదవ రెడ్డి, రవీందర్ రెడ్డి, రఘుపతి రెడ్డి, సమ్మి రెడ్డి, కేశవ రెడ్డి, రాజీ రెడ్డి, రఘుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఉదయము నుండి సాయంత్రం వరకు వివిధ ఆటలు ఆడారు డాన్స్ లు చేస్తూ హోరెత్తించారు

## ఘనంగా ఫెడరేషన్ ఆఫ్ కాలనీస్ వెల్ఫేర్ అసోసియేషన్ ద్వితీయ వార్షికోత్సవం

- ముఖ్యఅతిథిగా హాజరైన రంగారెడ్డి జిల్లా డిసిసి అధ్యక్షుడు చల్లా నరసింహారెడ్డి



**చట్టం, మీర్ పేట్:** ఫెడరేషన్ ఆఫ్ కాలనీస్ వెల్ఫేర్ అసోసియేషన్ ద్వితీయ వార్షికోత్సవం జిల్లెల్లగూడలోని శంకరమ్మ గార్డెన్స్ లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఫెడరేషన్ ఆఫ్ కాలనీస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్. చంద్రశేఖర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎర్ర ఆంజనేయులు, జనరల్ సెక్రెటరీ వంటేరు నరసింహారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వార్షికోత్సవానికి రంగారెడ్డి జిల్లా డిసిసి అధ్యక్షుడు చల్లా నరసింహారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ వార్షికోత్సవంలో అసోసియేషన్ లోని 60 కాలనీల అధ్యక్షులు, కార్యదర్శులు, సభ్యులు హాజరై..మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పెంచిన ఇంటి పన్నులపై ప్రధానంగా సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా చల్లా నరసింహారెడ్డి మాట్లాడుతూ..ఈ కాలనీలలో ఉండే సమస్యల పైన ఎప్పటికప్పుడు స్పందిస్తూ, అభివృద్ధి కోసం ఎల్లవేళలా కృషి చేస్తానని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి కాలనీలలో సమస్యలు పరిష్కరించడమే నా ముఖ్య ఉద్దేశమని తెలియజేశారు. ఫెడరేషన్ ఆఫ్ కాలనీస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్. చంద్రశేఖర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎర్ర ఆంజనేయులు, జనరల్ సెక్రెటరీ వంటేరు నరసింహారెడ్డి మాట్లాడుతూ..మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఇంటి పన్నులు విపరీతంగా పెంచారని, రాష్ట్రంలో ఏ మున్సిపాలిటీలో లేని విధంగా ఈ మున్సిపల్ కార్పొరేషన్ లో 300% వరకు ఇంటి పన్నులు పెంచారన్నారు. ఈ మున్సిపల్ కార్పొరేషన్ ప్రజలు ఎక్కువమంది పేద ప్రజలు, మధ్యతరగతి వారు నివసిస్తున్నారని, ఈ ఇంటి పన్నుల పెంపు వారికి పెనుభారంగా మారిందన్నారు. ప్రజలకు ప్రజాప్రతినిధులకు అందరికీ తమ సమస్య తెలియజేయడానికి ఈ సమావేశం ఏర్పాటు చేశామన్నారు. ప్రభుత్వం వెంటనే పెంచిన ఇంటి పన్నులు తగ్గించాలని వారు డిమాండ్ చేశారు. లేకుంటే వివిధ రూపాల్లో ఆందోళనలు నిర్వహించి న్యాయపోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ కాలనీల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా నిల్వ ఉంచిన పీడీఎస్ బియ్యం పట్టివేత



**చట్టం కోరుట్ల :** జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గం మేట్ పల్లి మండలం వెల్లుల్ల గ్రామ శివారులో అక్రమంగా పీడీఎస్ బియ్యం నిల్వ ఉందనే సమాచారం రాగా మేట్ పల్లి సబ్ ఇన్స్పెక్టర్ కిరణ్ విజిలెన్స్ సిబ్బంది సంయుక్తంగా ఆ ప్రాంతానికి వెళ్లగా ఓ పాడుబడ్డ ఇంట్లో సుమారు 17 బస్తాల పీడీఎస్ బియ్యం, సుమారు 8 క్వింటాల్ల 85 కిలోలు, ఉండగా విజిలెన్స్ అధికారుల ఆధ్వర్యంలో పంచానామా రాసి అట్టి పీడీఎస్ బియ్యం స్వాధీనం చేసుకొని ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశారు. అక్రమంగా పీడీఎస్ బియ్యం నిల్వ ఉంచిన వ్యక్తి పోలీసులు వస్తున్నది గమనించి అక్కడినుండి పారిపోయినాడు. అతడు గతకొన్ని రోజులనుండి మేట్ పల్లి మండలం లోని చుట్టుపక్కల గ్రామాలనుండి టీవీఎస్ బండిపై పీడీఎస్ బియ్యాన్ని కొనుగోలు చేస్తూ వచ్చి ఒక దగ్గర బస్తాలు జమచేసి వాటిని నిజామాబాద్ జిల్లాకు తరలిస్తున్నారని సమాచారం రాగా అట్టి సమాచారంతో వెళ్లి పీడీఎస్ బియ్యాన్ని పట్టుకోవడం జరిగింది అక్కడినుండి దొంగతనంగా బియ్యం తరలించిన వ్యక్తి పారిపోగా అతని ఆచూకీ కనుక్కొని వెంటనే అతన్ని అదుపులోకి తీసుకుంటామని తరువాత అతనిని తదుపరి చర్య నిమిత్తం కోర్టులో హాజరుపరుస్తామని మేట్ పల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఏ నిరంజన్ రెడ్డి తెలిపారు.

## సంయుక్త పిల్లల హాస్పిటల్ ప్రారంభం



**చట్టం, హయత్ నగర్:** హయత్ నగర్ లోని భాగ్యలత బస్ స్టాప్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన సంయుక్త పిల్లల హాస్పిటల్ ను నిర్వాహకులు డాక్టర్ ఎల్. సుశాంత్ ప్రభాత్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి ఘనంగా ప్రారంభించారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చిన్నారులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు 60 పడకలతో అత్యాధునిక వసతులతో, సామాన్యులకు అందుబాటు ధరల్లో ఉండేలా ఆసుపత్రి ప్రారంభించమన్నారు. హయత్ నగర్ పరిసర ప్రాంతాల ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. తమ ఆసుపత్రిలో ఇన్ ఫెర్టిలిటీ ట్రీట్మెంట్ , డయాగ్నొస్టిక్స్ లాబొరేటరీ సర్వీసెస్, తదితర సేవలు అన్ని వేళల అందుబాటులో ఉంటాయన్నారు .ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీనివాస్ మూర్తి, డాక్టర్ శ్రీనిధి, డాక్టర్ వెంకటేశ్వర రెడ్డి, డాక్టర్ వెంకట్ రెడ్డి, డాక్టర్ శేఖర్ రెడ్డి, డాక్టర్ జ్యోతి, డాక్టర్ మోహన్ రెడ్డి, డాక్టర్ రామిరెడ్డి, డాక్టర్ నాగేశ్వరరావు, రాజకీయ నాయకులు కంచర్ల సత్యనారాయణ రెడ్డి,పెద్ద అంబర్పేట్ కాంగ్రెస్ నాయకులు మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకలో పాల్గొన్న మాజీ మున్సిపల్ చైర్మన్...



**చట్టం కామారెడ్డి ప్రతినిధి :** ఎల్లారెడ్డి పట్టణ కేంద్రానికి చెందిన తోటవార్ పద్మ కుమారుడు తోటవార్ ధన్ రాజ్ వివాహ వేడుక పట్టణ కేంద్రంలోని ముత్యపు రాఘవులు కళ్యాణ మండపంలో ఘనంగా మాజీ నిర్వహించారు. ఈ వివాహ వేడుకలో మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత వెంకట్రాం రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ హాజరై వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సామెల్, తిమ్మారెడ్డి మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, సొసైటీ వైస్ చైర్మన్ ప్రశాంత్ గౌడ్, బిక్కనూరు గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సంజీవ రెడ్డి తదితరులున్నారు.

## నేడు మున్సిపల్ సమావేశం..



**చట్టం కామారెడ్డి ప్రతినిధి :** కామారెడ్డి మున్సిపల్ పాలకవర్గం ముగిసిన తర్వాత అధికారులతో ఎమ్మెల్యే వెంకట రమణా రెడ్డి మొదటి సమావేశం నిర్వహిస్తుండడంతో అధికారుల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. మున్సిపల్ కార్యాలయంలో సోమవారం అధికారులు, సిబ్బంది, కాంట్రాక్టర్లతో సమీక్ష నిర్వహించనున్నారు. ఈ మేరకు మున్సిపల్ కమిషనర్కు సమావేశానికి ఏర్పాట్లు చేయాలని లేఖ పంపారు. మధ్యాహ్నం 2 గంటలకు మున్సిపల్ కార్యాలయ అధికారులు విభాగాల వారిగా వివరణాత్మక సమాచారంతో సమన్వయ సమావేశానికి హాజరు కావాలని లేఖలో పేర్కొన్నారు. మధ్యాహ్నం 2 గంటల నుంచి 3 గంటల వరకు పారిశుధ్య కార్మికులు, నీటి కార్మికులు, యూనియన్ నాయకులతో, ఇంజినీరింగ్ విభాగానికి సంబంధించి సిబ్బంది, కాంట్రాక్టర్, హోర్డింగ్ ఏజెన్సీలతో సమన్వయ సమావేశం ఉంటుంది. రెవెన్యూ ఇన్ స్పెక్టర్లు, సిబ్బంది, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్, సిబ్బందితో వేరువేరుగా సమావేశాలు ఉంటాయని సమాచారం. ఎమ్మెల్యే నుంచి విభాగాల వారిగా వేరు వేరు సమావేశాలు ఉంటాయని స్పష్టంగా పేర్కొనడంతో అధికారులు ఆందోళనకు గురవుతున్నట్టుగా తెలుస్తోంది. ఇప్పటికే మున్సిపాలిటీ పనులకు సంబంధించి రూ. కోట్లల్లో బిల్లులు ఇవ్వాల్సి ఉండటం, గత పాలకవర్గం సమయంలో బిల్లుల క్లియరెన్స్ కోసం కమిషన్ అడుగుతున్నారని కౌన్సిలర్లు ఫిర్యాదు చేశారు. ఇటీవల 12 మంది కార్మికులను తొలగించారని వారిని చేర్చుకోవాలని డిమాండ్ చేస్తూ కార్మికులు మున్సిపల్ ఎదుట ఆందోళన చేపట్టారు. ఈ అంశాలపై ఎమ్మెల్యే వివరణ అడిగే అవకాశం ఉన్నట్లుగా తెలుస్తోంది.

## నేటి నుంచి ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ల వద్ద నిరసన కార్యక్రమాలు



**చట్టం రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** పద్మ శ్రీ, MRPS జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు.. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో డా"బి. ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమాలలో భాగంగా MRPS, MSP ఆధ్వర్యంలో ఆదివారం డప్పుల దరువుతో నిరసన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా MSP జిల్లా అధ్యక్షుడు ఖానాపురం లక్ష్మణ్ మాదిగ మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణ చట్టం అమలు చేసేంతవరకు గ్రూప్ 1, గ్రూప్ 2,గ్రూప్ లతో పాటు అన్ని రకాల ఫలితాలను నిలుపుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ..అదే విదంగా రేపటి నుండి జిల్లా కలెక్టరేట్ వద్ద నిరసన దీక్షలు జరపనున్నట్టు తెలిపారు. కాబట్టి 10 సోమవారం రోజున ఉదయం 10 గంటలకు తప్పనిసరిగా అన్ని మండలాల అధ్యక్షులు, కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు, సీనియర్ నాయకులు హాజరై విజయవంతం చేయగలరని కోరారు. అనంతరం కలెక్టరేట్ వద్ద నిరసన దీక్ష శిబిరం ఏర్పాటు చేయుటకు స్థలాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో MRPS రాష్ట్ర నాయకులు గుండా థామస్ మాదిగ, MSP జిల్లా అధికార ప్రతినిధి గుండ్రేడ్డి రాజు మాదిగ, జిల్లా కన్వీనర్ ఎలగందుల బిక్షపతి మాదిగ, జిల్లా.కో.కన్వీనర్స్ సావనపెల్లి రాకేష్ మాదిగ, నేరెళ్ల శ్రీనివాస్ మాదిగ, దండోరా కళామండలి జిల్లా ఉపాధ్యక్షుడు పసుల దుర్గయ్య మాదిగ, తంగళ్లపల్లి మండల అధ్యక్షులు సావనపెల్లి బాలయ్య మాదిగ, కోనరావుపేట మండల అధ్యక్షుడు కొమ్ము రాజశేఖర్ మాదిగ, సిరిసిల్ల టౌన్ అధ్యక్షుడు బడుగు లింగయ్య మాదిగ, ప్రధాన కార్యదర్శి కత్తరపాక సంతోష్ మాదిగ, తంగళ్లపల్లి మండల గౌరవ అధ్యక్షుడు మల్యాల లక్ష్మణ్ మాదిగ, నాయకులు చదల రాకేష్ మాదిగ, మేకల బాబు మాదిగ, కొమ్ము ప్రశాంత్ మాదిగ, కుర్మ రాజు మాదిగ, మానువాడ ధనుష్ మాదిగ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

చట్టం
సంపూర్ణ స్వతంత్ర దినపత్రిక
CHATTAM NEWS
@ChattamTV
సోమవారం
10.03.2025


# కాంగ్రెస్ పార్టీలో అయోమయం.. నేతల్లో కొరవడిన సమన్వయం.. నిరుత్సాహంగా కేడర్

**చట్టం,మేడ్చల్:** కాంగ్రెస్ పార్టీలో అయోమయ పరిస్థితి నెలకొంది. మేడ్చల్‌మల్కాజిగిరి జిల్లాలోని పార్టీ నేతల్లో సమన్వయ లోపంతో క్యాడర్‌లో పూర్తిగా నిరుత్సాహం నెలకొంది. అసలు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నట్లే లేదనిపిస్తుందని కాంగ్రెస్ పార్టీ క్యాడర్ చర్చించుకోవడం చర్చనీయాంశంగా మారింది. మేడ్చల్‌మల్కాజిగిరి జిల్లాలోని మేడ్చల్, మల్కాజిగిరి, ఉప్పల్, కుత్బుల్లాపూర్, కూకట్‌పల్లి నియోజకవర్గాలలో ఇదే పరిస్థితి ఏర్పడింది. దీంతో కాంగ్రెస్ కార్యకర్తల ఉత్సహం నీరుకారుతుంది. మేడ్చల్‌మల్కాజిగిరి జిల్లాలోని ఐదు నియోజకవర్గాల్లో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు లేకపోవడంతో పార్టీలోని నేతల మధ్య సమన్వయ లోపంతో కాంగ్రెస్ కార్యకార్యకర్తలు మిన్నకుండి పోవాల్సిన పరిస్థితి వచ్చింది.నియోజకవర్గ ఇంచార్జీలు అసంతృప్తి మేడ్చల్‌మల్కాజిగిరి జిల్లాలో పోటీ చేసి ఓడిపోయిన నేతలకే నియోజకవర్గ ఇంచార్జీలు ఇచ్చినా ప్రభుత్వ పెద్దల నుంచి ఎలాంటి సహకారం లేకపోవడంతో అసంతృప్తికి లోనవుతున్నట్లు తెలుస్తుంది. నియోజకవర్గాలలో అభివృద్ధి పథకాలకు సంబంధించి పెద్దగా పనులు జరగకపోవడం వీరికి ఎలాంటి ప్రోటోకాల్ లేకపోవడంతో కార్యకర్తలు వచ్చి నియోజవర్గ ఇంచార్జీలను కలిసిన ఎలాంటి పనులు కాకపోవడంతో కార్యకర్తలకు ఎలాంటి న్యాయం జరగపోవడంతో మిన్నకుండి పోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని కార్యకర్తలు చర్చించుకుంటున్నారు. ప్రభుత్వ పథకాలు ప్రారంభించిన వీరికి అధికారుల నుంచి



ప్రోటోకాల్ ఆహ్వానం అందకపోవడంతో పోలేని పరిస్థితి వచ్చింది. జిల్లా వ్యాప్తంగా నామినేటెడ్ పోస్టులను మేడ్చల్‌మల్కాజిగిరి జిల్లాకు కేటాయించకపోవడంతో నాయకులు నిరుత్సాహానికి గురువుతున్నారు. ప్రభుత్వ పెద్దలు సహకరించకపోవడం నామినేటెడ్ పోస్టులను జిల్లాకు ఇవ్వకపోదంతో కాంగ్రెస్ కార్యకర్తలు పనులు చేయించుకునే పరిస్థితి లేకుండా పోయిందని వాపోతున్నారు. దీనికి తోడు జీహెచ్ఎంసీ పరిధిలో నియోజకవర్గాలలో ఇప్పటి వరకు ఇందిరమ్మ ఇంటి పథకం, రేషన్‌కార్డులను లబ్ధిదారులకు అందించకపోవడంతో ప్రజలను ఎలా కలిసేదని కార్యకర్తలు నాయకులు వద్ద చెప్పుకుంటున్నారు. జిల్లాలోని పెద్ద నాయకుల మధ్య సమన్వయలోపంతో అసలు పార్టీ సమీక్షా సమావేశాలు జరిగిన దాఖలాలు అసలే కనిపించడం లేదు.

**సమీక్షా సమావేశాలకు రాని జిల్లా ఇంచార్జి మంత్రి**

జిల్లాలోని పార్టీ నాయకులు, కార్యకర్తల్లో ఉత్సాహం తెచ్చేలా జిల్లా ఇంచార్జి మంత్రి శ్రీధర్ బాబు జిల్లా కలెక్టరేట్ లోనైన సమీక్షా సమావేశాలు నిర్వహించకపోవడం కొంత నిరుత్సాహనికి గురి చేస్తుంది. పథకాలపై సమీక్షా సమావేశాలు నిర్వహిస్తే జిల్లాలో ఎలాంటి ప్రోటోకాల్ లేని నేతలు ఏదైనా ఉంటే మంత్రి శ్రీధర్‌బాబుకు చెప్పుకునే అవకాశం ఉంటుందని భావించిన ఇలాంటి కార్యక్రమాలు జరగకపోవడంతో మరింత నిరుత్సాహం ఆవరిస్తుంది. మేడ్చల్‌మల్కాజిగిరి జిల్లాలోని కాంగ్రెస్ పార్టీలోని నేతలను సమన్వయం చేసి కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దల సహకారం అందిస్తే తప్ప కాంగ్రెస్ పార్టీ క్యాడర్‌లో ఉత్సాహం నిండేలా కనపడటం లేదు.

## బర్డ్‌ఫ్లూ వ్యాధి సోకి 3500 నాటు కోళ్లు మృతి



**చట్టం నర్సాపూర్ :** బర్డ్‌ఫ్లూ వ్యాధి సోకి నాటు కోళ్లు మృతి చెందాయి. ఈ ఘటన మెదక్ జిల్లా నర్సాపూర్ మండలం లింగాపూర్ గ్రామంలో చోటుచేసుకుంది.మెదక్ జిల్లా నర్సాపూర్ మండలం లింగాపూర్ గ్రామానికి చెందిన నాటు కోళ్ల వ్యాపారి పాత్‌లోత్ ప్రసాద్ 3500 నాటుకోళ్లను పెంచుతూ ఉపాధి పొందుతున్నాడు. బాయిలర్ కోళ్లనే కాకుండా నాటు కోళ్లను కూడా పెంచుతూ ఉపాధి పొందుతున్నాడు. ప్రసాద్ ఫామ్ పక్కనే గల బాయిలర్ ఫామ్‌లో బర్డ్ ఫ్లూ సోకడంతో అన్ని కోళ్లు మృతి చెందాయని, ఆ కోళ్ల ఫామ్‌కు కొద్ది దూరంలోనే తన నాటు కోళ్ల ఫామ్ ఉందని అందులో 3500 నాటు కోళ్లను పెంచుతుండగా బాయిలర్ కోళ్లకు వ్యాపించిన బర్డ్ ఫ్లూ తన నాటు కోళ్లకు కూడా వ్యాపించడంతో అన్ని మృతి చెందాయని ఆవేదన వ్యక్తం చేశారు. నాటు కోళ్ల పిల్లల పెంపకానికి 8 లక్షల వరకు వెచ్చించానని అవి చనిపోవడంతో తీవ్రంగా నష్టపోయానంటూ లబోదిపోమంటున్నాడు. బోర్లు సైతం వేయించానని, తన నాటు కోళ్ల ఫామ్ వద్ద పుష్కలంగా నీళ్లు, దాన ఉన్నాయని ఇంతకుముందు 5 సార్లు నాటు కోళ్లను పెంచి విక్రయించానని, ఎప్పుడు ఇలా జరగలేదని, కేవలం బర్డ్ ఫ్లూ వాళ్లనే తన నాటు కోళ్లు చనిపోయాయి అంటూ ఆవేదన వ్యక్తం చేశాడు. ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని కోరాడు.

## సిమ్లాను తలపించేలా.. ఓదెల మండలంలో మంచు తుఫాను..




**చట్టం ఓదెల:** ఓదెల మండలంలోని పలు గ్రామాల్లో ఆదివారం ఉదయం మంచు తుఫాను కురిసింది. ఉదయం 6.45 నుంచి దాదాపు 40 నిమిషాల పాటు మంచి తుఫాను కురిసింది. 50 మీటర్ల దూరంలో ఉన్న రోడ్డు, వస్తువులు కూడా కనిపించనంతగా మంచు ఆవహించి ఉంది.వేసవికాలం ప్రవేశించి మధ్యాహ్నం ఎండలు దంచుతుండగా, ఉదయం రాత్రి చలి ప్రభావం ఉంది. ఆదివారం ఉదయం మంచు ప్రభావం తీవ్రంగా ఉండడంతో వామ్మో ఇదేమో మంచు అంటూ ప్రజలు వాపోయారు. మంచు తుఫాను కారణంగా రోడ్లపై వాహనదారులు అతి నెమ్మదిగా వెళ్లాల్సి వచ్చింది.అలాగే ఉదయం పూట వాహనాలపై వెళ్లేవారు ముఖాలకు మాస్కులు ధరించి, వాహనాల హెడ్ లైట్లు వేసుకొని ప్రయాణం సాగించారు. మంచు తుఫాను కారణంగా రైల్వే డ్రైవర్లు సిగ్నల్స్ కనిపించక తీవ్ర ఇబ్బందులు పడ్డారు. రైళ్లని ఈ కారణంగా వేగం తగ్గించి నడిపించారు. దేశ రాజధాని ఢిల్లీలో మాదిరిగా ఓదెల మండలంలో మంచు కనిపించడం ప్రజలు బెంబేలెత్తిపోయారు.

## ఆదిలాబాద్ జిల్లాలో ఘోర ప్రమాదం.. ఇద్దరు డ్రైవర్లు మృతి



**చట్టం ఆదిలాబాద్ :** ఆదిలాబాద్ జిల్లాలో జాతీయ రహదారి 44పై చందా టీ బైపాస్ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఆదివారం తెల్లవారుజామున 4.20 గంటల సమయంలో రెండు వాహనాలు ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ఇద్దరు డ్రైవర్లు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు.వివరాల్లోకి వెళ్తే.. ఆదిలాబాద్ నుంచి మహారాష్ట్ర వైపు వెళ్తున్న ఒక ఐషర్ వ్యాన్ టైర్ ప్రమాదవశాత్తు పేలిపోయింది. అనంతరం ఆ వాహనం డివైడర్‌ను ఢీకొట్టింది. దీంతో ఆ వాహనం ఇండికేషన్ లైట్లు కూడా ఆగిపోయాయి. ఇదే సమయంలో హైదరాబాద్ నుంచి జబల్పూర్ వెళ్తున్న కాంకర్ ట్రావెల్స్ బస్సు.. వేగంగా దూసుకొచ్చి వ్యాన్‌ను ఢీకొట్టింది. దీంతో బస్సు డ్రైవర్‌తో పాటు అందులోనే ఉన్న అదనపు డ్రైవర్ కూడా ప్రాణాలు కోల్పోయారు. మరో 10 మంది ప్రయాణికులు తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. మృతదేహాలను స్వాధీనం చేసుకుని, క్షతగాత్రులను ఆదిలాబాద్ రిమ్స్‌కు తరలించారు. చాలా వరకు అందరు స్వల్ప గాయాలతో బయటపడినట్లు వైద్యులు తెలిపారు. ఈ ప్రమాద ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## మరో రూ.3,000 కోట్ల రుణానికి యత్నం.. ఆర్బీఐకి ఇండెంట్ పెట్టిన రేవంత్‌రెడ్డి సర్కారు



**చట్టం హైదరాబాద్:** బహిరంగ మార్కెట్ నుంచి మరో రూ.3 వేల కోట్ల రుణ సమీరణ కోసం రేవంత్‌రెడ్డి సర్కారు శుక్రవారం రిజర్వు బ్యాంక్ (ఆర్బీఐ)కి ఇండెంట్ పెట్టింది. ఈ నెల 11న ఆర్బీఐ నిర్వహించే బాండ్ల వేలంలో పాల్గొని 24 ఏండ్ల కాలపరిమితితో రూ.1,000 కోట్లు, 27 ఏండ్ల కాలపరిమితితో రూ.1,000 కోట్లు, 28 ఏండ్ల కాలపరిమితితో మరో రూ.1,000 కోట్ల చొప్పన అప్పు తీసుకోనున్నది.నెల 4న జరిగిన బాండ్ల వేలంలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం రూ.2 వేల కోట్ల రుణం పొందిన విషయం తెలిసిందే. దీంతో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన 2023 డిసెంబర్ నుంచి ఇప్పటివరకు ఆర్బీఐ నుంచి తెచ్చిన అప్పు రూ.66,827 కోట్ల్లకు చేరింది.

**హడ్కో రుణం రూ.1,000 కోట్లు**

హౌసింగ్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (హడ్కో) నుంచి పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ (ఎంఏయూడీ) రూ.1,000 కోట్ల రుణం తీసుకున్నది. మున్సిపాలిటీల్లో మౌలిక వసతుల అభివృద్ధి కోసం హడ్కోకు రాష్ట్ర ప్రభుత్వం గ్యారంటీ ఇవ్వడం ద్వారా ఈ అప్పు తెచ్చింది. దీంతో ఎఫ్ఆర్‌బీఎం పరిధిలోకి రాకుండా కార్పొరేషన్లు/ఎస్‌పీవీల నుంచి రేవంత్‌రెడ్డి సర్కారు తెచ్చిన మొత్తం అప్పు రూ.62,991 కోట్లకు చేరింది.

## ఏపీలో హౌరా ఎక్స్‌ప్రెస్‌కు తప్పిన రైలు ప్రమాదం



**చట్టం అమరావతి :** ఆంధ్రప్రదేశ్‌లో హౌరా ఎక్స్‌ప్రెస్ రైలుకు పెను ప్రమాదం తృటిలో తప్పింది. గూడురు రైల్వే జంక్షన్ పరిధిలోని తిరుపతి జిల్లా అడవయ్యకాలనీ ప్రాంతంలో రైలు పట్టాలు విరిగిన విషయం గమనించిన స్థానికులు రెడ్ క్లాత్‌ద్వారా లోకోపైలట్ ను అప్రమత్తం చేశారు. దీంతో గమనించిన లోకోపైలట్ రైలును నిలిపివేయడంతో ప్రమాదం తప్పింది.రైల్వే సిబ్బంది హుటాహుటినా ఘటనా స్థలానికి చేరుకుని మరమ్మతు చేయడంతో గంటపాటు రైళ్ల రాకపోకలు నిలిచిపోయాయి. నంద్యాల జిల్లా మహానంది మండలం గాజులపల్లె వద్ద గూడ్స్ రైలు పట్టాలు తప్పింది. నంద్యాల నుంచి గుంటూరు వైపు గూడ్స్‌రైలు వెళ్తుండగా జరిగిన ఘటనలో ఒకరికి గాయాలయ్యాయి.

## ఆడబిడ్డలూ.. హ్యాట్సాఫ్..



**చట్టం నేరడిగొండ :** ఆడపడుచు పెండ్లికి ఆర్థిక సాయం మండలంలోని మంగళ్ మోట తర్నం(బి) గ్రామానికి చెందిన ఆడప డుచులు పేదింటి అమ్మాయి పెళ్లికి ఆర్థిక సహాయం చేసి అండగా నిలిచారు ఆదివాసుల సాంస్కృతిక సాంప్రదాయాలతో ఆదివాసి గ్రామాలలో నూతనంగా పెండ్లి వధూవరులకు ఎలాంటి కట్న కానుకలు లేనందున గ్రామంలోని 62 కుటుంబాల ఆడపడుచులు అందరూ కలిసి వారికి తోచినంత పొదుపు చేసుకొని 15555 రూపాయల ఆర్థిక సాయన్ని అందజేసి గ్రామస్తులు వారి ఐక్యమత్యాన్ని చాటుకున్నారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు కుంరం భీంరావ్ పటేల్, పేందుర్ మారుతి దేవారి, సిడం శ్యారావ్ మహాజన్, కుంరం గంగారాం, అత్రం ఈశ్వర్, మాజీ ఉప సర్పంచ్ తోడసం మన్ను, సిడం గంగారాం, కుంరం అమృత్ రావు, కుంరం తుల్సిరం, పెందూర్ భాపురావు, మెస్రం లింగు, కుంరం రామారావు, యూత్ సభ్యులు మడవి తుకారాం, జగ్నక్ నందేవ్ మెస్రం ప్రవీణ్ తొడసం రవి పెందూర్ సుంగు కుంరం లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ రవన్నస్ఫూర్తిని కొనసాగిద్దాం'



**చట్టం కామారెడ్డి ప్రతినిధి :** అజ్ఞాత సూర్యుడు ప్రజాపంథా యోధుడు.. కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్ (రవన్న) స్ఫూర్తిని కొనసాగిద్దమని, బలమైన విప్లవోద్యమాలను నిర్మించి ఆయన ఆశయాలను పరిపూర్తి చేద్దామని సీపీఐ(ఎం. ఎల్.) మాస్ లైన్ (ప్రజాపంథా) కామారెడ్డి జిల్లా కార్యదర్శి పి.రామకృష్ణ అన్నారు. కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండలం అన్నారం గ్రామంలో కామ్రేడ్.. రాయల సుభాష్ చంద్రబోస్ (రవన్న) తొమ్మిదో వర్ధంతి ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ జిల్లా నాయకులు ప్రకాష్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. 1969 లో డిగ్రీ చదువు ను వదిలి రాయల సుభాష్ చంద్రబోస్ ఎస్. ఎఫ్ లో కామ్రేడ్ బత్తుల వెంకటేశ్వరరావు తో పనిచేస్తూ ఆ తర్వాత 1970... 72 ప్రాంతం నాటికి రాష్ట్ర జీవితంలోకి వెళ్ళాడని తెలిపారు. 50 సంవత్సరాలు పాటు రాష్ట్ర జీవితం గడుపుతూనే 2016 మార్చి 9న బ్రెయిన్ స్ట్రోక్ గుర్రై అమరులయ్యారని పేర్కొన్నారు. పార్టీలో 1980 నుంచి కామ్రేడ్ డీవీకే. వి.వి. రవన్నలు కలిసి అతివాద, అవకాశవాదులకు వ్యతిరేకంగా అంతర్గత పోరాటం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) జిల్లా నాయకులు ప్రకాష్, సురేష్, కిషోర్, మండల నాయకులు గోపాల్, వెంకట్, నరసవ్వ కల్పన. తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**చట్టం, లింగంపేట్ :** లింగంపేట్ మండలం పోల్కంపేట గ్రామంలోనీ ఉన్నత పాఠశాలలో ఆదివారం 2008 2009 బ్యాచ్ చెందిన 10వ తరగతి విద్యార్థులు నాడు విద్యను బోధించిన ఉపాధ్యాయులతో కలిసి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులతో నాటి మధుర స్మృతులను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో నాటి ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు ఎంత ఉన్నత స్థాయికి వెళ్తే ఉపాధ్యాయులకు అంత సంతోషం అన్నారు, ప్రతి విద్యార్థి తమ జీవితంలో ఉన్నత స్థాయిలో స్థిరపడాలని ఉపాధ్యాయులు కోరుకుంటారన్నారు, ప్రతిఒక్కరు జీవితంలో స్థిరపడాలని ఆకాంక్షించారు, తాము సుమారు 15 సంవత్సరాల తర్వాత మళ్లీ పోల్కంపేట్ పాఠశాలకు వచ్చి నాటి విద్యార్థులను కలవడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందన్నారు. ఈసందర్భంగా విద్యార్థులకు బహుమతులు అందించారు, అనంతరం ఉపాధ్యాయులు మాణిక్య రెడ్డి, రవీందర్, దామోదర్, మంజుల, పద్మ, నాటి అటెండర్ భాగయ్య లను పూర్వ విద్యార్థులు శాలువా, పూలమాల, మెమొంటతో ఘనంగా సన్మానం చేశారు. నాటి ఉపాధ్యాయులతో కెక్ కట్ చేయించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు అజయ్ గౌడ్, స్మామ్రాట్, ఎల్లేశం, శ్రీనివాస్, రాజలింగం, రాజు, శ్రీనివాస్, సంతోష్, అశోక్, మోహన్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అధైర్య పడొద్దు అండగా ఉంటాం

**మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్**



**చట్టం న్యూస్ లింగంపేట్ :** ఆపదలో ఉన్న కార్యకర్తలకు తాము కచ్చితంగా అండగా ఉంటామని మాజీ శాసనసభ్యులు సురేందర్ అన్నారు, ఆదివారం మండలంలోని బాణాపూర్ గ్రామంలో టిఆర్ఎస్ పార్టీ కార్యకర్త కుటుంబ సభ్యులకు ప్రమాద బీమా చెక్కును అందించారు. బాణాపూర్ గ్రామనికి చెందిన BRS పార్టీ కార్యకర్త ఆళ్ల బాలయ్య ప్రమాదవశాత్తు మరణించగా BRS పార్టీ ఇన్సూరెన్స్(2 లక్షల) చెక్కును ఇంటికి వెళ్లి అందజేశారు ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ అధైర్య పడొద్దు అని తాము పార్టీ పరంగా అండగా ఉంటామని కుటుంబ సభ్యులకు ఆయన భరోసా కల్పించారు ఆయన వెంట టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు దివిటి రమేష్, మాజీ ఎంపీపీ ముదాం సాయిలు,సీనియర్ నేతలు నర్సింలు, శ్రీకాంత్ తోపాటు టిఆర్ఎస్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కొమురవెల్లి కోడెల స్తంభం వద్ద ఏరులై పారుతున్న మురుగు నీరు..



**చట్టం చేర్యాల,:** కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి వారి క్షేత్రంలోని కోడెల స్తంభం వద్ద మురుగు నీరు ఏరులైపారుతున్న వాటిని నియంత్రించేందుకు ఆలయ వర్గాలు, పంచాయతీ అధికారులు పట్టించుకోవడం లేదు. స్వామి వారి బ్రహ్మోత్సవాలు ప్రారంభం నుంచి రెండున్నర నెలలుగా ఇదే తంతు కొనసాగుతున్న సంబంధిత శాఖ అధికారులకు చీమకుట్టినట్టు లేదు. నాలుగు వారాల క్రితం మరమ్మతులు చేసేందుకు జేసీబీతో గుంతలు తీసి పైపులు వేసి పనులు పూర్తి చేయకుండా అసంపూర్తిగా వదిలిపెట్టారు. ఆలయ అధికారులు చేసుకుంటారు తమకు ఎందుకులే అనుకుంటూ పంచాయతీ శాఖ, పంచాయతీశాఖ చేస్తుందని ఆలయవర్గాలు అనుకుంటున్నారో ఏమో కాని భక్తులు బోనాలు తీసుకుపోతూ తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు స్వామి వారి దర్శనం కోసం ఎంతో పవిత్రంగా వారి ఇంటి నుంచి బయలుదేరి వచ్చి కోడెల స్తంభం ప్రదేశంలో తమ వాహానాలు పార్క్ చేసుకుని సామాగ్రి కొనుగోలు, షాపింగ్, దర్శనాలు తదితర వాటికి వెళ్లే భక్తులు సదరు నీటిని గమనించకుండా వెళ్లిపోతున్నారు. మురుగు నీరు పారుతున్న దానిని అరికట్టేందుకు అధికారులు, సిబ్బంది ఎలాంటి చర్యలు తీసుకోవడంలేదు. ఏరులై పారుతున్న డ్రైనేజీ సైతం ఎంపీడీవో కార్యాలయం ముందే ఉన్న అక్కడ విధులు నిర్వర్తించే అధికారులు, సిబ్బంది సైతం తమకు పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. స్వామి వారి బ్రహ్మోత్సవాల సమయంలో దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ, జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన సమీక్షలో సైతం పారిశుద్ధ్యంపై ప్రత్యేక చర్యలు తీసుకుంటామని జిల్లా అధికారులు హామీలు ఇచ్చి చేతులు దులుపుకున్నారు. 8వ ఆదివారం సందర్భంగా భారీగా భక్తులు తరలిరావడంతో స్వామి వారి క్షేత్రంలోని ఆలయ గదులతో పాటు ప్రైవేటు వ్యక్తులకు సంబంధించిన గదుల నుంచి భారీగా మురుగు నీరు బయటకు రావడంతో కోడెల స్తంభం వీది మొత్తం మురుగునీరు కమ్ముకుంది. గమనించకుండా వచ్చిన భక్తులు సైతం తమ వాహనాలు అక్కడే పార్క్ చేసుకుని తమ సామాగ్రి తీసుకుని అక్కడ నుంచి నడుచుకుంటూ వెళ్లిపోయారు. సంబంధిత శాఖ అధికారులు స్పందించి మురుగు నీరు పారుతున్న పైపులను మరమ్మత్తులు చేసి నీటిని బయటకు వెళ్లిపోయే విధంగా చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.ఈ విషయమై ఆలయ ఈవో కే.రామాజంనేయులను ఫోన్‌లో 'నమస్తే తెలంగాణ' వివరణ కోరగా మురుగు నీరు ప్రవహిస్తున్న విషయాన్ని పంచాయతీశాఖ అధికారులు, స్థానిక పంచాయతీ అధికారులకు తెలియజేశాం. వాటిని మరమ్మత్తు చేసేందుకు పైపులు తదితర సామాగ్రి కావాలంటే ఆలయ నిధుల నుంచి వాటిని కేటాయించామని తెలిపారు. అయిన్నప్పటికీ మరమ్మతులు చేయలేదని దీంతో భక్తులు ఇబ్బందులు పడుతున్నారని ఈ విషయమై ఉన్నతాధికారులు దృష్టికి తీసుకుపోనున్నట్లు తెలిపారు.

## రక్తహీనతతో బాలింత మృతి.. కేసీఆర్ కిట్ లేక.. పోషకాహారం అందక మరణం



**చట్టం ఆదిలాబాద్:** మహిళా దినోత్సవం రోజునే ఓ బాలింత రక్తహీనతతో మృతి చెందడం పలువురిని కలిచివేసింది. ఆడబిడ్డలకు సంక్షేమ పథకాలతో అండగా ఉండాల్సిన ప్రభుత్వమే వాటిని నిలిపివేసి వారి పాలిట శాపంగా మారింది. బీఆర్ఎస్ ప్రభుత్వంలో కేసీఆర్ ప్రవేశపెట్టిన న్యూట్రిషన్ కిట్ పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం నిలిపివేయడంతో పౌష్టికాహారం అందక కూలీ పనులు చేసుకునే ఓ పేదింటి ఆడబిడ్డ రక్తహీనతతో కన్నుమూసింది. వివరాల్లోకి వెళ్తే.. ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ మండలంలోని లక్కారంలో కూలీ పనులు చేసుకుంటూ ఉపాధి పొందే గర్భిణి అత్రం శ్రీ విద్య(23) పౌష్టికాహార లోపం ఫలితంగా రక్తహీనత సమస్యతో బాధపడుతున్నది. 40 రోజుల కిందట ప్రసవం కోసం ఆదిలాబాద్ రిమ్స్‌లో చేరింది. ప్రసవ సమయంలో దవాఖానలో రక్తం ఎక్కించినట్టు కుటుంబసభ్యులు తెలిపారు. రక్తహీనత కారణంగా తీవ్ర అనారోగ్యం బారిన పడిన శ్రీవిద్య మహిళా దినోత్సవం రోజైన శనివారం ఉదయం మరణించింది. దీంతో 40 రోజుల శిశువు అనాథగా మారిందని బంధువులు కన్నీరుమున్నీరవుతున్నారు.సంక్షేమ పథకాలను నిలిపివేసిన కాంగ్రెస్ ప్రభుత్వం గర్భిణులకు పౌష్టికాహారం అందించడానికి గత బీఆర్ఎస్ ప్రభుత్వం కేసీఆర్ న్యూట్రిషన్ కిట్ పథకాన్ని అమలు చేసింది. ఈ కిట్‌లో కిలో న్యూట్రిషన్ మిల్క్ పౌడర్, కిలో ఖర్జూర పండ్లు, మూడు బాటిళ్ల ఐరన్ సిరప్‌తోపాటు, అర కిలో నెయ్యి ఉంటాయి. ఈ కిట్‌లను రెండు విడతలుగా అందించింది. దీంతో గర్భిణుల్లో హిమోగ్లోబిన్ శాతం పెరగడంతోపాటు రక్తహీనత సమస్యకు పరిష్కారం లభించింది. ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతాల్లో మాతా, శిశు మరణాల రేటు తగ్గించడానికి ఈ కిట్ ఎంతగానో ఉపయోగపడింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాత ఈ పథకాన్ని నిలిచివేసింది. దీంతో గర్భిణులకు 14 నెలలుగా కేసీఆర్ న్యూట్రిషన్ కిట్ అందకపోవడంతో పోషకాహారం లభించడం లేదు. ప్రస్తుతం ఈ పథకం నిలిచిపోవడంతో మరణాలు సంభవిస్తున్నాయి.

## 11న బీఆర్ఎస్ శాసనసభా పక్ష సమావేశం



**చట్టం హైదరాబాద్ :** అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో ఈనెల 11 వ తేదీ (మంగళవారం) నాడు మధ్యాహ్నం ఒంటి గంటకు బీఆర్ఎస్ శాసనసభాపక్షం సమావేశం జరగనుంది. పార్టీ అధినేత కేసీఆర్ అధ్యక్ష తన తెలంగాణ భవన్‌లో జరగనుంది. ఈ సమావేశానికి పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు హాజరుకానున్నారు.

# మహిళా సాధికారతే ఇందిరమ్మ ప్రభుత్వ ధ్యేయం

- మహిళల ఆర్థిక అభివృద్ధి ప్రజా పాలన ప్రభుత్వ లక్ష్యం
- వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి



**చట్టం / పరకాల :** పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు పరకాల మున్సిపల్ లోని 13&14 వార్డు లో కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ తెలంగాణ తల్లి స్ఫూర్తిగా కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేసే దిశగా మన ప్రజా పాలన ప్రభుత్వం అడుగులేస్తుంది.కాంగ్రెస్ పార్టీ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, మహాలక్ష్మి పథకం ద్వారా 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్, గృహ జ్యోతి ద్వారా 200 యూనిట్లు వరకు ఉచిత విద్యుత్, మహిళ సమైక్యాలకు ఉచితంగా బస్సులు పంపిణీ, మహిళల పేరిట ఇందిరమ్మ ఇండ్లు మంజూరు, మహిళలకు పెట్రోల్ బంకులు. గ్యాస్ ఏజెన్సీల కొరకు ప్రణాళిక, అంగన్వాడి టీచర్లు. హెల్పర్ల రిటైర్మెంట్ ప్రయోజనాలు పెంపు, త్వరలో 14 వేలకు పైగా అంగన్వాడి టీచర్. హెల్పార్ల నియామకం, ఏడాది కాలంలో ప్రమాదవశాత్తు మరణించిన 400 మంది మహిళ సంఘాల సభ్యులకు 40 కోట్ల ప్రమాద బీమా చెక్కుల పంపిణీ ఇలా తెలంగాణ ప్రభుత్వంలో ఇందిరమ్మ ప్రభుత్వం ధ్యేయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్, మున్సిపల్ మాజీ చైర్మన్ సోదా రామకృష్ణ , కుంకుమేశ్వర ఆలయ చైర్మన్ కొలుగూరి రాజేశ్వరరావు, సమన్వయ కమిటీ సభ్యులు ఎండి రంజాన్ ఆలీ, ఎండీ అలీ చిన్నాల గోనాథ్, చందుపట్ల రాఘవరెడ్డి, మడికొండ శ్రీనివాస్, పాలకుర్తి శ్రీనివాస్, మున్సిపల్ మాజీ కౌన్సిలర్స్, మార్క రఘుపతి గౌడ్, బండి సదానందం గౌడ్,ఏకు రాజు, ఇందిరమ్మ కమిటీ మెంబర్స్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా దాసోజు శ్రవణ్..



**చట్టం:** బీఆర్ఎస్ పార్టీ తరపున ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థిగా దాసోజు శ్రవణ్ పేరు ఖరారైంది. ఈ మేరకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నిర్ణయం తీసుకున్నారు. రేపు ఉదయం దాసోజు శ్రవణ్ నామినేషన్ వేయనున్నారు. నామినేషన్ ప్రక్రియను దగ్గరుండి పర్యవేక్షించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను ఆదేశించారు. రాష్ట్రంలో ఎమ్మెల్యే కోటాలో ఐదు ఎమ్మెల్సీ స్థానాలు ఖాళీ అవుతున్నాయి. ఆయా స్థానాలకు ఇటీవల కేంద్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీ చేసింది. 10వ తేదీ వరకు దరఖాస్తుకు అవకాశం కల్పించింది. నామినేషన్ల విత్‌డ్రాకు 13 వరకు అవకాశం ఉంది. 20న ఎన్నికలు జరగనుండగా అదే రోజు ఫలితాలు వెల్లడి కానున్నాయి. ఎమ్మెల్యేల సంఖ్యాబలం ఆధారంగా మూడు కాంగ్రెస్‌కు, ఒకటి బీఆర్ఎస్‌కు వస్తాయి. ఐదో స్థానం కోసం కాంగ్రెస్‌కు ఎంఐఎంతో పాటు మరికొన్ని ఓట్లు అవసరమవుతాయి. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ఇప్పటికే ముగ్గురు ఎమ్మెల్సీ అభ్యర్థుల పేర్లను ఖరారు చేసింది. విజయశాంతి, అద్దంకి దయాకర్, శంకర్ నాయక్‌లను ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థులుగా ఖరారు చేసినట్లు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ వెల్లడించారు. మరో ఎమ్మెల్సీ స్థానాన్ని సీపీఐకి కాంగ్రెస్ కేటాయించింది. ఆ స్థానానికి చాడ వెంకటరెడ్డిని ఖరారు చేసే అవకాశం ఉందని తెలుస్తోంది.

# ఇన్సూరెన్స్ డబ్బుల కోసం వ్యాన్‌కు నిప్పుపెట్టిన ఓనర్..



**చట్టం సిరిసిల్ల రూరల్:** ఇన్సూరెన్స్ డబ్బుల కోసం ఆశపడి ఓ వ్యక్తి తన వ్యాన్‌ను తగులబెట్టాడు. ప్రమాదవశాత్తూ జరిగిందని అందర్నీ నమ్మించి.. బీమా డబ్బులు కొట్టేయాలని అనుకున్నాడు. కానీ అనుమానం వచ్చి పోలీసులు దర్యాప్తు చేయడంతో అసలు విషయం వెలుగులోకి వచ్చింది. రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండలం టెక్స్‌టైల్ పార్కు గేటు సమీపంలో జరిగిన ఈ ప్రమాదానికి సంబంధించిన వివరాలను తంగళ్లపల్లి ఎస్సై రామ్మోహన్ వెల్లడించారు.రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండలం టెక్స్‌టైల్ పార్కు గేటు సమీపంలో ఈ నెల 8వ తేదీన రాత్రి ఐచర్ వ్యాన్ కాలిపోయింది. వ్యాన్‌లో మంటలు చెలరేగడంతో వ్యాన్ పూర్తిగా దగ్ధమైంది. దీనిపై టెక్స్‌టైల్ పార్క్ గ్రామ కారోబార్ గౌడ రాజమహేందర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో దర్యాప్తు చేపట్టిన పోలీసులు.. వ్యాన్ ఓనర్ నిమ్మల మహేశ్‌ను అదుపులోకి తీసుకుని విచారించారు. పోలీసుల విచారణలో ఆసక్తికరమైన విషయాలు వెలుగులోకి వచ్చాయి. నిమ్మల మహేశ్ 9 నెలల క్రితం ఫైనాన్స్‌లో ఓ వ్యాన్‌ను కొనుగోలు చేశాడు. కానీ కొన్నప్పటి నుంచి వ్యాన్ తరచూ రిపేర్లకు వస్తుంది. అలాగే సరైన కిరాయిలు లేకపోవడంతో ఈఎంఐ డబ్బులు కట్టలేక ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాడు. దీంతో ఆర్థిక కష్టాల నుంచి బయటపడేందుకు వ్యాన్‌ను ప్రమాదవశాత్తూ కాలిపోయిందని నమ్మిస్తే ఇన్సూరెన్స్ డబ్బులు వస్తాయని ఆశపడ్డాడు. అందుకే పథకం ప్రకారం.. నిన్న రాత్రి ఓ క్యాన్‌లో పెట్రోల్ తీసుకొచ్చి, తన వ్యాన్ క్యాబిన్‌లో పోసి నిప్పంటించాడు. అనంతరం అక్కడి నుంచి పరారయ్యారని ఎస్సై రామ్మోహన్ వివరించారు.

# ఆసిఫాబాద్ మెడికల్ కాలేజీకి కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు : సీఎం రేవంత్ రెడ్డి



**చట్టం సుల్తాన్ బజార్ :** ఆసిఫాబాద్‌లో నిర్మిస్తున్న మెడికల్ కాలేజీకి కొండా లక్ష్మణ్ బాపూజీ పేరును పెడుతుతన్నామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఆదివారం నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో నిర్వహించిన 17వ అఖిల భారత పద్మశాలి, 8వ తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం మహాసభకు సీఎం హాజరయ్యారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. సభలో ఏర్పాటు చేసిన ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఆత్మ గౌరవానికే కాదు త్యాగానికి సైతం మారుపేరు అందుకు నిదర్శనమే కొండా లక్ష్మణ్ బాపూజీ అని కొనియాడారు.మలి దశ తెలంగాణ ఉద్యమం కోసం జలదృశ్యంలోని తన ఇంటిని అందించిన గొప్ప మహోన్నత వ్యక్తి కొండా లక్ష్మణ్ బాపూజీ అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. బడుగు బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా 2011లో సోనియాగాంధీ అధ్యక్షతన కులగణన చేయగా తర్వాత వచ్చినటువంటి బీజేపీ ప్రభుత్వం నేటి వరకు తొక్కి పెట్టిందని విమర్శించారు. కులగణన చేసిన తీరుతామని రాహుల్‌గాంధీ ప్రకటించిన నేపథ్యంలో ఈ క్రెడిట్‌ను తమ ఖాతాలో వేసుకునేందుకు బీజేపీ ప్రభుత్వం ప్రయత్నిస్తుందని ఆరోపించారు. రైతన్నలు, నేతన్నలు తమకు రెండు కళ్లలాంటి వారని, వారి అభివృద్ధికి ప్రభుత్వం ఎల్లవేళలా కృషి చేస్తుందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. తమ ప్రభుత్వ హయాంలో 65 లక్షల మంది మహిళలకు నాణ్యమైన రెండు చీరలను పంపిణీ చేసేలా నేతన్నలను ఆర్డర్లు ఇస్తామని.. అందుకోసం రూ.600 కోట్ల బడ్జెట్‌ను కేటాయించినట్లు తెలిపారు. మహారాష్ట్రలోని సోలాపూర్‌లో నేతన్నల కోసం నిర్మిస్తున్నటువంటి మార్కండేయ భవన్‌కు తెలంగాణ రాష్ట్రం తరపున కోటి రూపాయలను అందజేస్తామని ఈ సందర్భంగా ప్రకటించారు.

# ఊరూరా కన్నీటి బోర్లు! రాష్ట్రవ్యాప్తంగా రైతుల బోర్ల ఖర్చు రూ.500 కోట్లు

- చెరువులు, కుంటలు ఎండుముఖం
- పంటల రక్షణకు అన్నదాతల తండ్లాట
- సాగునీటికి కొత్తగా బోర్లు, బావులు
- రైతులకు తడిసి మోపెడవుతున్న భారం
- ఒక్కోబోరుకు కనీసం 30-50 వేల ఖర్చు
- మోటారు, పైపులతో కలిపి లక్షకుపైనే
- అప్పులు చేసి బోర్లు తవ్విస్తున్న వైనం
- కాంగ్రెస్ సర్కార్ తెచ్చిన తంటా



**చట్టం హైదరాబాద్,:** రాష్ట్రంలో అన్నదాతల ఆశల సాగుకు కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం శాపంగా మారింది. అనాలోచిత నిర్ణయాలు, కక్షసాధింపు రాజకీయాలతో ప్రాజెక్టులను పడావు పెట్టడంతో భూగర్భజలాలు అడుగంటిపోయాయి. చెరువులు, కుంటలు ఎండిపోయి బోర్లు, బావులు ఒట్టిపోతున్నాయి. మొన్నటి వరకు మూడు నాలుగు ఎకరాలకు నీరందించిన బోరు ఇప్పుడు అరెకరం తడపడమే గగనమైపోతున్నది. సర్కారు సృష్టించిన ఈ సాగునీటి కష్టాలతో పంటలు ఎండుముఖం పడుతున్నాయి.కండ్లముందే ఎండుతున్న పంటలను కాపాడుకునేందుకు రైతులు పడరాని పాట్లు పడుతున్నారు. మళ్లీ పాతరోజులకు మళ్లాల్సిన దుస్థితి ఏర్పడింది. దీంతో బోర్లు, బావులు వేసేందుకు మొగ్గుచూపుతున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున బోరు బావులు తవ్వుతున్నారు. కష్టమైనా సరే అప్పులు చేసి మరీ కొత్తగా బోర్లు, బావులు తవ్విస్తున్నరు. దీంతో గ్రామాల్లోకి బోరు బండ్లు క్యూకడుతున్నాయి. రాత్రి, పగలు తేడా లేకుండా భూమికి చిల్లులు పొడుస్తున్నయి. ఏ గ్రామంలో చూసినా బోరు బండ్ల చప్పుళ్లు వినపడుతున్నాయి. పంటలు ఎండిపోయి, పెట్టుబడులు రాక అప్పులే దిక్కువుతున్నాయంటూ రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఏడెనిమిదేళ్లుగా సాగు నీళ్ల కోసం నిశ్చింతగా ఉన్న రైతన్నకు మళ్లీ ఇప్పుడు కాంగ్రెస్ సర్కారు కరువు ఛాయలు చూపిస్తున్నదనే విమర్శలు వినిపిస్తున్నాయి. 'కాంగ్రెస్ సర్కారు వచ్చింది.. కరువు తెచ్చింది' అంటూ ఊరూరా రైతులు తిట్టిపోస్తున్నారు. కాంగ్రెస్ సర్కారు వచ్చాక చెరువులు, కుంటలను నీళ్లతో నింపడమే మానేసింది. ఫలితంగా బోరు బావుల్లోకి నీళ్ల ఊటలు బంద్ అయి ఒట్టిపోతున్నాయి. దీంతో పంటలకు నీళ్లు కరువయ్యాయి. ఈ నేపథ్యంలో రైతులు పంటలను కాపాడుకునేందుకు మళ్లీ కొత్తగా బోర్లు, బావులు తవ్విస్తున్నారు.

**నెలరోజుల్లో లక్షకు పైగా బోర్లు**

ఒక్కో రైతు తన భూమి, స్థోమతను బట్టి 2 నుంచి 5 బోర్లు వేయిస్తున్నారు. ఇప్పటికే ఒక్కో గ్రామంలో సగటున 8 నుంచి 10 బోర్ల చొప్పున వేసినట్టుగా తెలుస్తున్నది. ముఖ్యంగా ఉమ్మడి నల్లగొండ జిల్లాలో గత నెల రోజుల్లో ఒక్కో ఊరిలో సగటున కొత్తగా 30 నుంచి 40 బోర్లు వేసినట్టు బోర్ బండి యజమానులే చెప్తున్నారు. ఈ లెక్కన నెల రోజుల్లోనే రాష్ట్రవ్యాప్తంగా సుమారు లక్ష బోర్లు వేసినట్టు బోర్‌వెల్ ఓనర్స్ అసోసియేషన్ ప్రతినిధులు చెప్తున్నారు. ఇంకా కొత్త బోర్ల సంఖ్య రెట్టింపు అయ్యే పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఈ నెలరోజుల్లో 150 నుంచి 200 బోర్లు వేసినట్టు ఓ బోరుబండి యజమాని చెప్పడం తీవ్రతకు అద్దంపడుతున్నది.

**తగ్గిన బోర్ల సక్సెస్ రేట్**

రైతులు పెద్ద ఎత్తున బోర్లు వేస్తున్నప్పటికీ రైతులు ఆశించిన స్థాయిలో ఫలితం దక్కడం లేదు. బోర్ల సక్సెస్ రేటు 2030 శాతం మాత్రమే ఉన్నట్టుగా తెలుస్తున్నది. ఒక గ్రామంలో 5 బోర్లు వేస్తే అందులో ఒకటి లేదా రెండు మాత్రమే సక్సెస్ అవుతున్నాయి. కొన్ని ప్రాంతాల్లో 500 అడుగుల లోతు వేసినా ప్రయోజనం ఉండటం లేదని రైతులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. పడిన కొన్ని బోర్లలో కనీసం ఒక్క ఇంచు నీళ్లు కూడా పడటం లేదు. దీంతో ఆ బోరులో నీళ్లు పడినా.. ప్రయోజనం ఉండటం లేదు.

**అప్పులకూపంలోకి రాష్ట్ర రైతాంగం**

రాష్ట్రవ్యాప్తంగా కొత్త బోర్ల కోసం రైతులు రూ.500 కోట్లు ఖర్చు చేసినట్టు ఓ అంచనా. ఒక్కో బోరుకు కనీసం రూ.3050 వేలు ఖర్చవుతుంది. నీళ్లు పడకుంటే మిగిలేది అప్పులే. పడితే మోటరు, పైపులు, వైరు, ఇతర ఖర్చులు కలిపి రూ.లక్ష నుంచి రూ.1.2 లక్షల వరకు ఖర్చవుతుంది. ప్రతి రైతు సగటున 250 ఫీట్ల నుంచి 500 ఫీట్ల వరకు బోర్లు వేయిస్తున్నారు. ఈ విధంగా ఒక్కో రైతు కొత్త బోర్ల కోసం కనీసం రూ.లక్ష వరకు ఖర్చు చేస్తున్నారని అంచనా. ఈ విధంగా ఒక్కో బోరుకు ఖర్చు సగటున రూ.50 వేలుగా లెక్కిస్తే, ఇప్పటికే లక్ష బోర్లు వేసినట్టు అంచనా. అంటే సాగు నీళ్ల కోసం పరితపిస్తున్న రైతులు ఈ రూ.500 కోట్లను అప్పులు, రుణాలుగా తీసుకొని బోర్లకు పెట్టడం సంచలనంగా మారింది.

**అడుగంటిన భూగర్భజలాలు**

బీఆర్ఎస్‌పై కక్షతో కాంగ్రెస్ సర్కారు కాళేశ్వరం ప్రాజెక్టును పడావు పెట్టిందనే విమర్శలు ఉన్నాయి. దీంతో చెరువులు, కుంటలకు నీళ్లు కరువయ్యాయి. చెరువులపై ఆధారపడ్డ బోర్లు, బావులు ఎండిపోయాయి. వెరసి పంటలకు నీళ్లు కరువయ్యాయి. రైతులకు కన్నీళ్లు మాత్రమే మిగిలాయి. వేసవి ప్రారంభంలోనే భూగర్భజలాలు రాష్ట్రవ్యాప్తంగా సగటున 2 మీటర్ల లోతుకు పడిపోవడం ఆందోళనకరం. భూగర్భజలాలు అడుగంటిపోవడంతో అన్నదాత విలవిల్లాడుతున్నారు. చేతకొచ్చే దశలో పంటలు ఎండిపోవడంతో పశువులకు మేతగా వదులుతున్నారు. సర్కారు నిర్లక్ష్య వైఖరితో ఈ వేసవిలో రాష్ట్ర రైతాంగం సాగునీటి కోసం అరిగోస పడుతున్నది.

# భార్యను చంపి ఆత్మహత్య చేసుకున్న వ్యక్తి.. మనవడి చితిపైకి దూకి తాత మృతి



**చట్టం భోపాల్:** ఒక వ్యక్తి తన భార్యను హత్య చేశాడు. ఆపై ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఆ వ్యక్తి మరణంపై అతడి తాత తీవ్ర మనస్తాపం చెందాడు. మనవడి చితిపైకి దూకి సజీవ దహనమయ్యాడు. దీంతో మహిళ హత్య, ఇద్దరు వ్యక్తుల ఆత్మహత్యలపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. మధ్యప్రదేశ్‌లోని సిద్ధి జిల్లాలో ఈ విషాద సంఘటన జరిగింది. మార్చి 7న సిహోలియా గ్రామానికి చెందిన 34 ఏళ్ల అభయరాజ్ యాదవ్, 30 ఏళ్ల భార్య సవితా యాదవ్‌ను హత్య చేశాడు. ఆ తర్వాత ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. అదే రోజు సాయంత్రం భార్యాభర్తల మృతదేహాలకు అంత్యక్రియలు నిర్వహించారు.కాగా, మనవడు అభయరాజ్ మరణాన్ని అతడి తాత రామావతార్ తట్టుకోలేకపోయాడు. వృద్ధుడైన ఆయన తీవ్ర మనస్తాపం చెందాడు. అంత్యక్రియల సమయంలో కాలుతున్న మనవడి చితిపైకి అతడు దూకాడు. మంటల్లో కాలి చనిపోయాడు. మరోవైపు ఈ సమాచారం తెలుసుకున్న పోలీసులు ఈ సంఘటనలపై కేసు నమోదు చేశారు. భార్య సవితను భర్త అభయరాజ్ ఎందుకు చంపాడో అన్నది తెలియలేదని పోలీస్ అధికారి చెప్పారు. మహిళ హత్య, ఇద్దరు వ్యక్తుల ఆత్మహత్యలపై దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

# బైక్‌పై వెళ్తున్న జర్నలిస్ట్‌ను వాహనంతో ఢీకొట్టి.. కాల్పులు జరిపి హత్య



**చట్టం లక్నో:** బైక్‌పై వెళ్తున్న జర్నలిస్ట్‌ను దుండగులు వాహనంతో ఢీకొట్టారు. ఆ తర్వాత అతడిపై కాల్పులు జరిపి హత్య చేశారు. కలకలం రేపిన ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఉత్తరప్రదేశ్‌లోని సీతాపూర్‌లో ఈ సంఘటన జరిగింది. రాఘువేంద్ర బాజ్‌పాయ్ ఒక హిందీ దినపత్రికకు స్థానిక విలేకరిగా పని చేస్తున్నాడు. ఆర్టీఏ కార్యకర్త కూడా అయిన ఆయనకు శనివారం మధ్యాహ్నం 3.15 గంటల సమయంలో ఫోన్ వచ్చింది. దీంతో ఇంటి నుంచి బైక్‌పై బయలుదేరాడు.కాగా, లక్నోఢిల్లీ జాతీయ రహదారిపై బైక్‌పై వెళ్తున్న జర్నలిస్ట్ రాఘువేంద్రను ఒక వాహనం ఢీకొట్టింది. ఆ తర్వాత అతడిపై మూడు రౌండ్లు కాల్పులు జరిగాయి. రక్తం మడుగుల్లో పడి ఉన్న రాఘువేంద్ర రోడ్డు ప్రమాదానికి గురై మరణించినట్లుగా తొలుత పోలీసులు భావించారు. మరోవైపు మృతదేహాన్ని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అతడి శరీరంపై మూడు బుల్లెట్ గాయాలున్నట్లు డాక్టర్లు గుర్తించారు. దీంతో జర్నలిస్ట్ రాఘువేంద్రను హత్య చేసినట్లు పోలీసులు నిర్ధారించారు. నిందితులను అరెస్ట్ చేసేందుకు నాలుగు బృందాలను ఏర్పాటు చేసినట్లు పోలీస్ ఉన్నతాధికారి తెలిపారు. జర్నలిస్ట్ హత్యా సంఘటన స్థానికంగా కలకలం రేపింది.

# ఆ జిల్లాలకు హెచ్చరిక జారీ చేసిన ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ.. అసలు విషయం ఇదే..




**చట్టం అమరావతి:** ఆంధ్రప్రదేశ్‌లో ఎండల తీవ్రత పెరిగిపోతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ రోణంకి కూర్మనాథ్ చెప్పారు. రానున్న రెండ్రుజుల్లో అల్లూరి సీతారామరాజు , పార్వతీపురం మన్యం, ఏలూరు జిల్లాల్లో తీవ్ర వడగాల్పులు వీయనున్నట్లు హెచ్చరించారు. ఈ రెండ్రుజులపాటు ఆయా జిల్లాల ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు.సోమవారం రోజు అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు, కూనవరం, వరరామచంద్రాపురం, మారేడుమిల్లి, నెల్లిపాక, వై.రామవరం మండలాల్లో వడగాల్పులు తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉందని చెప్పుకొచ్చారు. పార్వతీపురం మన్యం జిల్లా గరుగుబిల్లి, గుమ్మలక్ష్మీపురం, జియమ్మవలస, పార్వతీపురం, సీతంపేట, సీతానగరం మండలాల్లో వేడి గాలులు భారీగా వీయనున్నట్లు హెచ్చరించారు. అలాగే ఏలూరు జిల్లాలోని కుకునూర్, వేలేర్పాడు మండలాల్లోనూ వీటి ప్రభావం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. మంగళవారం నాడు ఈ మూడు జిల్లాల్లోని 39 మండలాల్లో వడగాల్పులు వీచే అవకాశం ఉందని వెల్లడించారు. ఆయా జిల్లాల ప్రజలు ఎండదెబ్బ తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కూర్మనాథ్ సూచించారు. బయటకు వెళ్లేటప్పుడు కండువా లేదా రుమాలు తలకు కట్టుకోవాలని, వెంట గొడుగు తీసుకెళ్లాలని చెప్పారు.


కాగా, ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా కొన్ని రోజులుగా ఎండలు మండిపోతున్నాయి. ఉదయం నుంచీ సాయంత్రం వరకూ ఎండలు, రాత్రి వేళ చలిగాలులు ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. ఇవాళ (ఆదివారం) నంద్యాల జిల్లా ఆలమూరులో 40.3, కర్నూలు జిల్లా లద్దగిరిలో 39.6, వైఎస్ఆర్ కడప జిల్లా నల్లచెరువుపల్లిలో 39.4 సెల్సియస్ డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదు అయ్యాయి.

# ఎస్ఎల్‌బీసీ సొరంగంలో కొనసాగుతున్న సహాయక చర్యలు..



**చట్టం నాగర్‌కర్నూల్ :** శ్రీశైలం వద్ద ఎస్ఎల్‌బీసీ సొరంగంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. సొరంగంలో గల్లంతైన కార్మికులు, ఇంజినీర్ల వారిని గుర్తించడంలో కొంత పురోగతి లభించింది. ప్రమాదం జరిగిన 100 మీటర్ల దూరంలో డీ2 పాయింట్‌లో కార్మికుల ఆనవాళ్లను కేరళ జాగిలాలు గుర్తించినట్లు తెలుస్తోంది. ఈ ప్రాంతంలో సిబ్బంది జాగ్రత్తగా మట్టిని తొలగిస్తున్నారు. గల్లంతైన వారిలో కొందరిని నేడు సాయంత్రానికి గుర్తించే అవకాశం ఉంది. ఆనవాళ్లు లభించడాన్ని అధికారులు ఇంకా ధృవీకరించలేదుఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదంలో చిక్కుకున్న వారి మృతదేహాలను గుర్తించేందుకు కేరళ నుంచి తీసుకొచ్చిన క్యాడవర్ డాగ్స్ ఇప్పుడు పోలీస్ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారాయి. ఇతర రాష్ట్రాలు, నిఘా సంస్థలకు కూడా జాగిలాలకు శిక్షణ ఇచ్చి పంపిస్తున్న తెలంగాణలో.. అటువంటి డాగ్స్ లేకపోవడం చర్చనీయాంశమైంది. 'మన ఇంటి కుక్క పసిగట్టదా?' అంటూ పలువురు పోలీసులు ప్రశ్నించుకుంటున్నారు. ఇప్పటికే ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లోకి వెళ్లిన తెలంగాణ స్నిఫర్‌డాగ్స్ ఎలాంటి ఫలితాలు రాబట్టకుండానే తిరిగి వచ్చేశాయి. ఈ క్రమంలో కేరళ క్యాడవర్ డాగ్స్ ఇప్పటికే మృతదేహాల స్పాట్లను గుర్తించినట్టు విశ్వసనీయ సమాచారం. ఈ నేపథ్యంలో తెలంగాణలో శిక్షణ పొందిన ఇతర జాతి జాగిలాలకు కూడా అటువంటి శిక్షణ ఇప్పించాల్సిన అవసరంపై చర్చలు కొనసాగుతున్నట్టు తెలిసింది.

# మాడల్ ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 20కి వాయిదా




**చట్టం హైదరాబాద్:** ఏప్రిల్ 13న నిర్వహించాల్సిన తెలంగాణ మాడల్ స్కూల్స్ ప్రవేశ పరీక్షను 20కి వాయిదావేసినట్టు మాడల్ స్కూల్స్ డైరెక్టర్ శ్రీనివాసచారి తెలిపారు. ఆన్‌లైన్ దరఖాస్తుల స్వీకరణ గడువు ఈ నెల 10తో ముగియనుండగా, ఈ నెల 20 వరకు పొడిగించినట్టు తెలిపారు.ఏప్రిల్ 15న హాల్‌టికెట్లను విడుదల చేస్తామని, 20న ఉదయం 10 నుంచి 12 గంటల వరకు 6వ తరగతిలో ప్రవేశాలకు, మధ్యాహ్నం 2నుంచి 4 గంటల వరకు 7వ తరగతి నుంచి 10వ తరగతిలోని ఖాళీల భర్తీకి ప్రవేశపరీక్ష నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఇప్పటి వరకు 33,892 మంది దరఖాస్తు చేసుకున్నట్టు వెల్లడించారు.

# టీఎన్జీవో కోశాధికారి రామినేని శ్రీనివాస్ మరణం పట్ల కేటీఆర్, హరీశ్‌రావు సంతాపం



**చట్టం:** తెలంగాణ ఉద్యమకారుడు, టీఎన్జీవో ట్రెజరర్, ఎక్సైజ్ శాఖ సూపరింటెండెంట్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న రామినేని శ్రీనివాసరావు (60) అలియాస్ బొట్టు శ్రీను మరణం పట్ల బీఆర్ఎస్ నాయకులు కేటీఆర్, హరీశ్‌రావు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన కుటుంబానికి సంతాపం తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు. నెల క్రితం బ్రెయిన్ స్ట్రోక్‌కు గురైన రామినేని శ్రీనివాసరావు.. కంచన్‌బాగ్‌లోని అపోలో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. కోమాలో ఉన్న శ్రీనివాసరావు పరిస్థితి విషమించడంతో ఆదివారం మరణించారని వైద్యులు తెలిపారుకేటీఆర్ సంతాపం శ్రీనివాసరావు మరణం పట్ల బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంతాపం తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు. ఉద్యమకాలంలో శ్రీనివాసరావుతో కలిసి పనిచేసిన జ్ఞాపకాలతో పాటు, తెలంగాణ ఉద్యమానికి ఆయన చేసిన సేవలను గుర్తుచేసుకున్నారు.

**రామినేని మరణం తీరని లోటు : హరీశ్‌రావు**

గత కొన్ని రోజులుగా తీవ్ర అనారోగ్యంతో పోరాడిన ఉద్యమసహచరులు, తెలంగాణ ఎన్జీవో రాష్ట్ర కోశాధికారి, అబ్కారీ శాఖలో సూపరింటెండెంట్ గా పని చేస్తున్న రామినేని శ్రీనివాసరావు మరణం తీరనిలోటు అని హరీశ్‌రావు అన్నారు. తెలంగాణ సాధన ఉద్యమంలో ఆయన చేసిన పోరాటం అనిర్వచనీయమని కొనియాడారు. అయన మృతి ఉద్యోగ సంఘాలకే కాదు.. తెలంగాణకు తీరని లోటు అని పేర్కొన్నారు.

PRINTED, PUBLISHED AND OWNED BY SIRIGADA PRASAD AND PRINTED AT INDUR OFFSET PRINTERS, OPPOSITE CHEER HANUMAN TEMPLE, WEEKLY BAZAR, NIZAMABAD DISTRICT,TELANGANA 503001., AND PUBLISHED AT: H.NO. 3-3-486/2, GAYATHRINAGAR, VARNI ROAD, NIZAMABAD DISTRICT, TELANGANA - 503001.,EDITOR: SIRIGADA PRASAD. RNI.NO. TELTEL/2010/32350. CELL ;9948884497. PRASADSIRIGADA27@GMAIL.COM